

# జగనాసుర వధ

## ఎందుకు?

రాష్ట్ర జనాభాలో సగానికి పైగా వెనుకబడిన తరగతులవారే (బీసీలు). పలు కారణాల వలన సామాజిక, ఆర్థిక, రాజకీయ అధికార ప్రాతినిధ్యంలో దశాబ్దాలుగా వీరు వెనుకబడే ఉన్నారు. తెలుగుదేశం ఆవిర్భావంతో వారి స్థితిగతుల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం జరిగింది. బీసీల సామాజిక, ఆర్థిక వికాసానికి ఉత్ప్రేరకమైన రాజకీయ అధికారంలో భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం జరిగింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించింది తెదేపా. దీంతో బీసీ గళం వినపడటం మొదలైంది. కాలచక్రంలో ఈ మార్పు దేశవ్యాప్తంగా విస్తరించింది. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయ సూత్రానికి తూట్లు పొడిచారు. స్థానిక సంస్థల్లో బీసీల వాటా 10 శాతం తగ్గింది. అప్రధానమైన పోస్టులు బీసీలకిచ్చి రాజకీయ, ఆర్థిక పెత్తనాన్ని అస్మదీయులైన ఐదుగురు సామంతుల చేతుల్లో పెట్టి బీసీ మంత్రులు, నాయకులను వారి ముందు మోకాళ్లపై సాగిలపడేలా చేశారు.

బీసీల ఆత్మగౌరవం తిరిగి నిలబడాలంటే, రాష్ట్ర రాజకీయ యవనికపై బీసీల గళం గట్టిగా వినబడాలంటే, వారికి సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో జరగాలంటే జగనాసుర వధ అనివార్యం. దీనికి ముహూర్తం మే 13. ఆలోచించండి.. చేయి చేయి కలిపి కదం తొక్కండి. గుర్తుంచుకోండి.

ఇక మిగిలింది 7 రోజులే!





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




2

రాష్ట్రానికి మోదీ ఆశీస్సులు కావాలి

- పవన్ కల్యాణ్







4

మోదీ కల.. పేదరికంలేని భారత్

- నారా లోకేష్

## రాష్ట్ర పునర్నిర్మాణానికి

# మోదీ గ్యారంటీ

- గాడి తప్పిన రాష్ట్రాన్ని పట్టాలెక్కిస్తాం
- వికసిత భారత్ స్వప్నంలో వికసిత ఆంధ్ర అంతర్భాగం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధికి పెద్దపీట
- పోలవరం సహా ప్రాజెక్టులను పరుగులెత్తిస్తాం
- చంద్రబాబు పాలనలో రాష్ట్రం టాప్
- జగన్ హయాంలో అధోగతిపాలు
- మూడు రాజధానుల సాకుతో ఖజానా ఖాళీ
- అభివృద్ధికి బ్రేకులు.. ఫుల్ స్పీడ్‌లో అవినీతి
- మద్య నిషేధమని చెప్పి భారీ వ్యాపార లావాదేవీలు
- మోదీ గ్యారంటీ.. బాబు నాయకత్వం.. పవన్‌కల్యాణ్ విశ్వాసాలతో ఉజ్వల భవిత
- పాలకుల దోపిడిని కక్కించటానికి కొత్త చట్టం
- కూటమిని గెలిపించాలని ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి

2

వైసీపీ సర్కారు అవినీతిని జెట్ స్పీడ్‌లో పరిగెత్తించింది. ప్రగతి సాధన విషయంలో చతికిలపడింది. ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సున్నా. అవినీతి వందశాతం. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన పాపం వైసీపీదే. ఆ పార్టీని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారు. కూటమి గెలుపు ఖాయం. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే సర్కారే ఉండాలి. ఆంధ్ర అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఒక్కటే మార్గం.

- ప్రధాని నరేంద్ర మోదీ

## వైసీపీది అవినీతి తంత్రం - ఎన్డీయేది అభివృద్ధి మంత్రం

6

## ఇక రాష్ట్రానికి..

# అన్నీ మంచి శకునాలే..!

- ఎన్డీయే గెలుపును ఎవరూ అడ్డుకోలేరు
- అనకాపల్లి సభలో చంద్రబాబు

3



ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ భరోసా ఇవ్వడం శుభసూచకం. ఇక రాష్ట్రానికి అన్నీ మంచి శకునాలు, వైసీపీకి పీడ శకునాలు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే గెలుపును ఎవ్వరూ ఆపలేరు. *160* అసెంబ్లీ స్థానాలు, *25* లోక్‌సభ స్థానాలను కూటమి గెలుచుకుంటుంది. అవినీతి వైసీపీ ఇంటికెళ్లడం ఖాయం.

- నారా చంద్రబాబు నాయుడు

### నేడు తిరుపతిలో

## చంద్రబాబు, పవన్ ఉమ్మడి సభ

- మధ్యాహ్నం పుంగనూరులో ప్రజాగళం

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు మంగళవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. రాత్రికి తిరుపతిలో జనసేనాని పవన్‌కళ్యాణ్‌తో కలిసి ఉమ్మడి సభలో పాల్గొంటారు. హైదరాబాద్‌నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విమానంలో బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో పుంగనూరు చేరుకుని, సాయంత్రం 4 గంటల నుండి 5.15 వరకు పట్టణంలోని గోకుల్ వీధి, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగే ప్రజాగళం సభలో పాల్గొని హెలికాప్టర్‌లో తిరుపతి చేరుకుంటారు. రాత్రి 7 గంటల నుండి 8.30 వరకు తిరుపతి గాంధీ రోడ్డులోని నాలుగు కాళ్ల జంక్షన్‌లో జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్‌తో కలిసి పాల్గొంటారు.

## వరుస పరిణామాలతో

# వైసీపీలో ఉక్కపోత



- ఇటు మోదీ, షా ఘాటు విమర్శలు
- అటు ఈసీ వరుస షాక్‌లు
- ఎన్నికల ముందే చేతులెత్తేసిన లీడర్లు, క్యాడర్
- అభ్యర్థుల్లో ఓటమి భయం
- దిక్కుతోచని జగన్

8

## చంద్రబాబుపై జగన్ విమర్శలను తప్పుబట్టిన ఈసీ

- కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని స్పష్టీకరణ
- పునరావృతం చేయొద్దని జగన్‌కు హెచ్చరిక

7

## నేటి నుండి కుప్పంలో భువనేశ్వరి పర్యటన

8

## కొత్త డీజీపీ హరీష్ గుప్తా

7

జగన్ సేవలో తరిస్తున్న..

## అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డి అవుట్!

7

చైతన్యరథం



# రాష్ట్ర పునర్నిర్మాణానికి మోదీ గ్యారంటీ

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అతలా కుతలమైన ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశయాల మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం సాయంత్రం స్పందించారు. కష్టాల్లోవున్న రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజమహేంద్ర వరంలో జరిగిన కూటమి ఉమ్మడి ప్రజాగళం సభలో పలు విషయాలపై మోదీ వివరంగా మాట్లాడారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జరిగిన నిర్వాకాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, తిరిగి రాష్ట్రాన్ని గాడిలో పెట్టటానికి, కష్టాల్లో ఉన్న ప్రజలకు పూర్తి అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. మే 13న జరగనున్న పోలింగ్‌లో ప్రజలు కూటమికి అనుకూలంగా ఇచ్చే ఓటుతో రాష్ట్రాభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలవుతుందని, రాష్ట్రంతోపాటు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఏర్పడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## నాడు-నేడు

చంద్రబాబు నేతృత్వంలో నాడు రాష్ట్రం అభివృద్ధిలో అగ్రపథంలో దూసుకుపోగా.. జగన్‌రెడ్డి పాలనలో గాడితప్పిందని, ప్రజలిచ్చిన ఐదేళ్ల సదవకాశాన్ని ముఖ్యమంత్రి వృధా చేసుకున్నారని మోదీ అన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందని ఆవేదన వ్యక్తం చేస్తూ.. అట్టి పరిస్థితుల్లో కేంద్రంలోనైనా, రాష్ట్రాల్లోనైనా ఎన్డీఏ మాత్రమే అండగా నిలబడి సమస్యల నుంచి గట్టెక్కిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, అవినీతి మాత్రం ఫుల్‌స్పీడ్‌లో దూసుకుపోయిందని, ప్రజా సంక్షేమం పట్టాలు తప్పటంతోపాటు అభివృద్ధి కనుమరుగైందని ప్రధాని వివరించారు.

రాష్ట్ర యువత, ప్రజల శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి చిరపరిచితమని, వేగంగా ముందుకెళ్తున్న ప్రపంచంతోపాటు రాష్ట్రం వడివడిగా అడుగులు వేయాలని, కానీ అలా జరగలేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు.

ఎన్నికలకు ముందు మద్యపానాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక భారీస్థాయిలో మద్యపాన విక్రయ లావాదేవీలు జరిగాయని, ఇసుక, లిక్కర్ మాఫియాలు రాష్ట్రంలో స్వైర విహారం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు. కీలకమైన రాజధాని విషయంలో మూడుముక్కలాటకు తెరతీసి ఒకటీ నిర్మించలేకపోయారని, ఖజానాను మాత్రం ఖాళీ చేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ సామర్థ్యం ఏమాత్రం లేకుండా పోయిందని, రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే తపన లేనప్పుడు ఆశించిన ఫలితాలు ఏమాత్రం రావని.. రాష్ట్రంలో అదే జరిగిందని, ప్రధానమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15,000 కోట్ల ఆర్థిక సహాయం చేసిందని... అయితే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుపోవాలనే ఆరాటం వైసీపీ ప్రభుత్వంలో ఏ మాత్రం కనిపించలేదని ప్రధాని వివరించారు. దీంతో రైతులకు సాగునీరు అందక వారు పలు ఇక్కట్ల పాలయ్యారని.. జూన్ 4 తర్వాత ఇలాంటి అన్ని సమస్యల సత్వర పరిష్కారానికి అండగా ఉంటానని ప్రధాని మోడీ భరోసా ఇచ్చారు.

- గాడి తప్పిన రాష్ట్రాన్ని పట్టాలెక్కిస్తాం
- వికసిత భారత్ స్వప్నంలో వికసిత ఆంధ్ర అంతర్భాగం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధికి పెద్దపీట
- పోలవరం సహా ప్రాజెక్టులను పరుగులెత్తిస్తాం
- చంద్రబాబు పాలనలో రాష్ట్రం టాప్
- జగన్ హయాంలో అధోగతిపాలు
- మూడు రాజధానులంటూ ఒకటీ కట్టలేదు.. ఖజానా ఖాళీ
- అభివృద్ధికి బ్రేకులు.. ఫుల్ స్పీడ్‌లో అవినీతి
- మద్య నిషేధమని చెప్పి భారీ వ్యాపార లావాదేవీలు
- మోదీ గ్యారంటీ.. బాబు నాయకత్వం.. పవన్‌కల్యాణ్ విశ్వాసాలతో ఉజ్వల భవిత
- పాలకుల దోపిడిని కక్కించటానికి కొత్త చట్టం
- కూటమికి భారీ విజయాన్ని చేకూర్చాలని ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి



## ఆగిన ప్రాజెక్టుల పరుగులు

వికసిత భారత్ నిర్మాణ ప్రయత్నాల్లో వికసిత ఆంధ్ర ప్రదేశ్ అంతర్భాగమని అంటూ.. ఈ దిశగా ఆగిపోయిన, నిర్మాణంలో ఉన్న పలు ప్రాజెక్టులపై ఎన్నికల తరువాత అధికారంలోకి రానున్న ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ దృష్టి పెడుతుందని మోదీ హామీ ఇచ్చారు.

అమరావతి,విజయవాడ రహదారి నిర్మాణం, రాష్ట్రాన్ని హైదరాబాద్‌తో కలిపే రహదారి పనులు, విశాఖపట్నం-చెన్నై కారిడార్, చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి, రాజమండ్రి విమానాశ్రయం, విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు, నిర్మాణంలో ఉన్న పలు జాతీయ రహదారుల పనులు, కాకినాడ పోర్టు నిర్మాణ పనులు వంటి పలు పథకాలను వేగిరపరచి రాష్ట్ర ఆర్థిక రూపు రేఖలను మారుస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్. వైసీపీలపై ధ్వజం

రాష్ట్రంలో వైసీపీ ఒకవైపు, కాంగ్రెస్ మరోవైపు కూట మికి వ్యతిరేకంగా ఎన్నికలబరిలో ఉన్నాయని, పోలింగ్‌కు ముందే కాంగ్రెస్ ఓటమిని అంగీకరించగా.. రాష్ట్ర ప్రజలు వైసీపీని ఇప్పటికే తిరస్కరించారని ప్రధాని నొక్కి వక్కాణించారు. చేతికొచ్చిన అధికారాన్ని దుర్వి నియోగం చేసుకొని అభివృద్ధికి అడ్డుపడటమే వైసీపీ దుస్థితికి కారణమన్నారు. కేంద్ర స్థాయిలో కాంగ్రెస్, ప్రతిపక్ష ఇండియా కూటములు చీటికి మాటికి ఈడీ... పీడీ... అంటూ గోల చేస్తున్నారని దానికి కారణం ప్రజలకు తెలుసని మోదీ అన్నారు. జార్ఖడ్ రాష్ట్రంలో కుప్పలు కుప్పలుగా నోట్లు బయటపడ్డ వైనాన్ని ప్రజలు టీవీల్లో చూశారని, ఇదంతా కాంగ్రెస్‌కు చెందిన నంబర్ వన్ కుటుంబ సన్నిహితుల దేనని, అలా ఈడీ పట్టుకున్న డబ్బులను లెక్కించలేక కౌంటు మెషీన్లు కూడా మొరాయించాయని ప్రధాని ఎద్దేవా చేశారు.

## దోపిడి సొమ్ము కక్కించడానికి కొత్త చట్టం

ఈనేపథ్యంలో అధికార దుర్వినియోగంతో అడ్డంగా దోచుకున్న ప్రజాధనాన్ని వారినుంచి కక్కించి, ప్రజలకు పంచిపెట్టే విధానాలపై చట్టం చేయటానికి న్యాయ సలహాలు తీసుకుంటున్నానని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ప్రయత్నాలు చేస్తున్నందుకే ప్రతిపక్షాలు తనపై తిట్ల దండకాలకు పూనుకుంటున్నాయని.. అయితే తన లక్ష్యం కేవలం పేదలను ఉద్ధరించడమేనని ఆయన అన్నారు.

## ఎన్టీఆర్‌ను తలుచుకున్న ప్రధాని

దేశ సాంస్కృతిక వారసత్వానికి, అభివృద్ధికి ఆంధ్ర ప్రదేశ్ మారుపేరుగా నిలిచిందని అంటూ శ్రీరాముని పాత్రలో జీవించి ఆ మహనీయుని వైశిష్ట్యాన్ని ప్రజలందరికి తెలియజేసిన స్వర్గీయ ఎన్టీ రామారావును ప్రధాని మోడీ గుర్తుచేసుకున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పూర్తిచేసి 500సంవత్సరాల భారతీయుల కలను ఎన్డీఏ సాకారం చేసిందని ఆయన అన్నారు.

## ఏపీ భవిత కోసం ఓటేయండి

కష్టాల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే భారీ విజయంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు మే 13న ప్రజలు తమ ఓట్ల ద్వారా మద్దతు నివ్వాలని ప్రధాని మోడీ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడు పార్టీల నేతలు, శ్రేణులు ఇంటింటికి వెళ్లి.. ప్రధాని మోడీ రాజమహేంద్రవరం వచ్చారు. మీ అందరికి తన నమస్కారాలు తెలపమన్నారని చెప్పి డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు వారిమద్దతు కోరాలని ప్రధాని సూచించారు. మోదీ గ్యారంటీ, చంద్రబాబు నేతృత్వం, పవన్‌కల్యాణ్ విశ్వాసాలతో కూడిన కూటమి విజయం రాష్ట్రానికి, దేశానికి ఎంతో మేలు చేస్తుందని ప్రధాని మోడీ ప్రజలకు హామీ ఇచ్చారు.

### రాష్ట్రానికి మోదీ ఆశీస్సులు కావాలి : పవన్ కల్యాణ్

గత ఐదేళ్లుగా విష ఘడియల కోరల్లో చిక్కుకుపోయిన రాష్ట్రం బయటపడాలంటే ప్రధాని మోదీ ఆశీస్సులు ఎంతో అవసరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలో జరిగిన కూటమి ఉమ్మడి సభలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించిన ప్రధాని మోదీని ప్రశంసించారు. ఎటుచూసినా రాష్ట్రంలో దోపిడీలు, కుంభకోణాలు మాత్రమే కనిపిస్తున్నాయని ఈ తరుణంలో కూటమిని మోదీ ముందుండి నడపాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వాన్ని స్థాపించి వైసీపీ అవినీతిని బద్దలుకొడతామని ఆయన గట్టిగా చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిలను సమపాళ్లలో అమలుచేస్తూ దేశాన్ని ప్రధాని మోడీ నూతన పథంలో నడిపించారని ఆయన పొగిడారు. మోదీ వెల్లువెత్తితే ప్రతి పౌరుడు అణువణువున స్పందిస్తారని.. భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే దేశ వ్యతిరేక శక్తులు భయపడేలా చేసిన ఘనత ప్రధాని మోదీదని పవన్ కల్యాణ్ అన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన పేరున రాష్ట్రంలో నడిపించాడని ఆయన వ్యాఖ్యానించారు. పద్మశ్రీ అవార్డులకు మున్నెన్నడూ లేని గౌరవాన్ని కల్పించి పలు తెలుగువారి ఘనతలను వెలికితీసి వారికి ఆ బిరుదులు ప్రధాని మోదీ ఇచ్చారని తెలిపారు.

### దుష్ట పాలన అంతానికే కూటమి ఏర్పాటు: పురందేశ్వరి

రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సాగుతున్న దుష్టపాలన అంతానికి, కంటకుడిని గద్దె దించడానికి కూటమి ఏర్పాటైందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరం కూటమి సభలో మాట్లాడుతూ... భాజపా, తెలుగుదేశం, జనసేన పార్టీల మూల సూత్రాలు,ఆలోచనలు ఒకటేనని, పేదలసంక్షేమం,సుపరిపాలనతో రాష్ట్రాభివృద్ధి కూటమి లక్ష్యమని ఆమె వివరించారు. ఓటు హక్కు చాలా గొప్పదని, మే 13న ఆ పవిత్ర హక్కును దేశ, రాష్ట్ర హితం కోసం సద్వినియోగం చేసుకోవాలని పురందేశ్వరి ప్రజలకు సూచించారు.

చైతన్యరథం

# ఇక రాష్ట్రానికి అన్నీ మంచి శకునాలే..!

- ఎన్డీయే గెలుపును ఎవరూ అడ్డుకోలేరు
- వందల కోట్లు ఖర్చు చేసినా.. జగన్‌రెడ్డికి ఓటమి ఖాయం
- మోదీ గ్యారెంటీతో పరుగులు పెట్టనున్న రాష్ట్రాభివృద్ధి
- అనకాపల్లి సభలో చంద్రబాబు



అనకాపల్లి, చైతన్యరథం: ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి ఇక అన్నీ మంచి శకునాలేనని, ఇక వైసీపీకి అన్ని పీడ శకునా లేనని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపును ఎవరూ ఆప లేరని, 160 అసెంబ్లీ, 25 లోక్‌సభ సీట్లలో కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్లడం ఖాయమన్నారు.

ఈ ఎన్నికల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా జగన్‌కు ఓట మి తప్పదని, జగన్ పని అయిపోయిందని, అధికారం ఉంది కదా అని విర్రవీగిన వ్యక్తి జగన్ అని అన్నారు. 2047లో వికసిత్ భారత్.. మోదీ లక్ష్యమని, వికసిత్ ఆంధ్రప్రదేశ్.. తన లక్ష్యమన్నారు. మనకు మోదీ గ్యారెంటీ.. సూపర్ సిక్స్ ఉన్నాయని భరోసానిచ్చారు. కూటమి మేనిఫెస్టో ముందు వైసీపీ మేనిఫెస్టో వెలవెల బోయిందని ఎద్దేవా చేశారు. సోమవారం నాడు అనకా పల్లిలో జరిగిన ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచార సభ లో ప్రధాని మోదీతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో జగన్ పోవాలి, ప్రజలు గెలవాలి, రాష్ట్ర నిలవాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని, సినిమాల్లోకాదు నిజ జీవితంలోనూ నిజమైన హీరో పవన్‌కళ్యాణ్ అని అన్నారు.





### ప్రతి శుక్రవారం జేసీబీలు వస్తాయి

చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 2019కి ముందు జగన్ రెడ్డి పాదయాత్రలో నెత్తిన చెయ్యి పెట్టి, బుగ్గలు నిమరి, ముద్దులు పెట్టాడని, అధికారంలోక వచ్చాక బాదుడే బాదుడు.. గుద్దుడే గుద్దుడని అన్నారు. శుక్రవారం సాయంత్రానికి జేసీబీ తెచ్చి ఎవరో ఒకరి ఇళ్లు కూలుస్తారని, పోలీసుల్ని గోడలు దూకించి అరెస్టులు చేయించాడని గుర్తు చేశారు. తమ మూడు పార్టీల కలయిక గూండాగిరిని అణచివేయడానికి, అమరావతి నిర్మాణానికి, పోలవరం పూర్తి చేయడానికి, ఉత్తరాంధ్ర సుజల ప్రవంతిని నిర్మించడానికి, అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేయడానికి, తెలుగు భాషను, దేవాలయాలను కాపాడడం కోసమేనని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రజలకు తాతలు, తండ్రుల నుండి వచ్చిన ఆస్తులపై నీ ఫోటోలేంటి? నా భూమి పత్రాలపై ఈ సైకో ఫోటో పెట్టుకోవాలా అని ప్రశ్నించారు.











### పోస్టల్ బ్యాలెట్ ఓట్లన్నీ కూటమికే

పోస్టల్ బ్యాలెట్లలో ఉద్యోగులు జగన్‌రెడ్డికి చుక్కలు చూపించారని అన్నారు. అవినీతితో సంపాదించిన సొమ్ముతో ఉద్యోగుల ఓట్లు కొనాలని ప్రయత్నించినా వాటిని ఉద్యోగులు తిరస్కరించారని చెప్పారు. ఒంగోలు అయితే వైసీపీ నేతలు ఓటుకు ఐదు వేల రూపాయలు ఇవ్వబోతే ఓ మహిళా ఉద్యోగి వాటిని తిరస్కరించి టీడీపీ వాళ్లకు వద్దకు వచ్చి తానే పది వేల రూపాయలు పార్టీ ఫండ్‌గా ఇచ్చిందని తెలిపారు. ఆదివారం నుండి పోల్ అవుతున్న పోస్టల్ బ్యాలెట్లన్నీ కూటమికే పడుతున్నాయని, జగన్ పని అయిపోయిందని, గెలిచేది మనమేని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ప్రతి ఇంటికీ గొడ్డలి పంపిస్తాడు

2019కి ముందు తన తండ్రిని, చిన్నాన్నను చంపేశారు అంటూ కొందరిపై నిందలేశారని, అధికారంలోకి వచ్చాక నిందలేసిన వారికే పదవులిచ్చాడని, ఇది జగన్‌రెడ్డి రాజకీయ విలువలని ధ్వజమెత్తారు. హూ కిల్డ్ బాబాయ్ అనేది ప్రజలందరికీ అర్థమైందని, ఈ జగ్గూ భాయ్‌కి అర్థం కావడం లేదన్నారు. గతంలో బాబాయిని గొడ్డలితో చంపాడని, మరోసారి గెలిస్తే.. ప్రతి ఇంటికీ గొడ్డలి తీసుకొస్తాడని, అందుకు ఒప్పుకుంటారా..లేక తిరగబడతారో యువత తేల్చుకోవాలన్నారు.

### ఉత్తరాంధ్ర ద్రోహి జగన్‌రెడ్డి

ఉత్తరాంధ్ర అంటేనే బీసీలు అని, తెలుగుదేశం పార్టీకి కంచు కోట అని, ఉత్తరాంధ్రను కూటమి క్లీన్ స్వీప్ చేయడం తథ్యమని అన్నారు. ఉత్తరాంధ్ర ద్రోహి జగన్ రెడ్డి అని, గతంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల కోసం తమ ప్రభుత్వం రూ.2500 కోట్లు ఖర్చు చేస్తే.. జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.500 కోట్లు మాత్రమేని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి, పోలవరం, నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిచ్చే అవకాశం ఉండేదన్నారు. మొన్నటి వరకు విజయసాయిరెడ్డి, ఇప్పుడు సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రపై పెత్తనం చేస్తున్నారని, కానీ తాము ఎర్రన్నాయుడు, బందారు సత్యన్నారాయణ మూర్తి, అయ్యన్న పాత్రుడు, గంటా లాంటి వారిని ప్రోత్సహించామని చెప్పారు. ప్రతిభా భారతిని ఏకంగా స్పీకర్‌గా ఎన్నుకున్నామన్నారు.

జగన్ రెడ్డి ప్రేమ అంతా ఉత్తరాంధ్ర భూములపైనే తప్ప ఉత్తరాంధ్ర అభివృద్ధి ఏ మాత్రం పట్టలేదని అన్నారు. రేపు జరిగే ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య, ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి మధ్య, విధ్వంసానికి అభివృద్ధికి మధ్య, కల్లోల ఆంధ్రప్రదేశ్‌కి కలల ఆంధ్రప్రదేశ్‌కి మధ్య జరుగుతున్న పోరాటమని, ఈ పోరాటంలో ఎన్డీయేను గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

చివరల్లో అనకాపల్లి, విశాఖ, అరకు, విజనగరం లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తున్న, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో అసెంబ్లీకి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను ఒక్కొక్కరిగా చంద్రబాబు సభికులకు పరిచయం చేశారు.

చైతన్యరథం



# పేదరికంలేని భారత్

# మోడీ కల

- దేశం దశ, దిశ మార్చిన ప్రధాని
- మోడీ అండ రాష్ట్రానికి ఎంతో అవసరం
- మోడీ మనకు ఎయిమ్స్ ఇస్తే, జగన్ దానికి నీళ్లు కూడా ఇవ్వలేదు
- మోసానికి ప్యాంటు, షర్టు తొడిగితే.. అది జగన్‌రెడ్డి
- యువగళం పాదయాత్ర అనుభవంతో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన
- గంజాయి, డ్రగ్స్ వాడకంపై లోకేష్ ఆందోళన



అమరావతి (చైతన్యరథం): గత పదేళ్ల పాలనలో దేశం యొక్క దశ, దిశలను మార్చిన ప్రధానమంత్రి మోడీ అండ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. రాజమహేంద్రవరంలో సోమవారం సాయంత్రం 'ప్రజాగళం' పేరిట జరిగిన కూటమి ఉమ్మడి సభలో ప్రసంగించారు.

ప్రధాని మోడీ నాయకత్వ పటిమతోనే ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని, అందుకనే ప్రధాని 'విశ్వజీత్' అన్న పిలుపునకు అర్హులని లోకేష్ అన్నారు. పేదరికంలేని భారతదేశమే ప్రధాని కల అని, పేదల సంక్షేమం, అభివృద్ధి పనులను తగుపాళ్లలో దేశ వ్యాప్తంగా మోడీ అమలు చేస్తున్నారన్నారు. పేదవాడికి తినడానికి చేపలు ఇవ్వడంకంటే, చేపలు పట్టటం నేర్పిస్తే పేదలు ఆత్మగౌరవంతో, సొంతకాళ్లపై జీవిస్తార నేది మోడీ సిద్ధాంతమని లోకేష్ వ్యాఖ్యానించారు. 'వికసిత భారత్' మోడీ కల, 'వికసిత ఆంధ్ర' చంద్ర బాబు, పవన్ కల్యాణ్ కలగా లోకేష్ అభివర్ణించారు. 'రాష్ట్రాలుగా అభివృద్ధిలో పోటీపడండి.. భారతజాతిగా ముందుకు నడవండి' అన్న ప్రధాని మోడీ ఆలోచనా విధానం ఎంతో సమర్థనీయమని లోకేష్ అన్నారు. పొత్తు కోసం మొదట త్యాగం చేసింది, ప్రజల తరఫున ప్రశ్నించేది జనసేన అధినేత పవన్ కల్యాణ్ అని లోకేష్ ప్రశంసించారు.



తెదేపా అధినేత చంద్రబాబు నిరంతరం పిల్లలు, యువత భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని, దానికి అను గుణంగా పథక రచన చేస్తారని, తద్వారా వెనుకబడిన కుటుంబాలను పైకి తీసుకురావటానికి కృషి చేస్తారని లోకేష్ వివరించారు. 2014-19 కాలంలో రాష్ట్రంలో అప్పటి కూటమి ప్రభుత్వం కేంద్రం అండతో పలు పథకాలు చేపట్టిందని తెలుపుతూ.. రాజధాని అమరా వతి ప్రాజెక్టు, పోలవరం నిర్మాణాలను లోకేష్ ఉద హరించారు. వైజాగ్‌ను ఐటీహబ్‌గా, ఉభయగోదావరి జిల్లాలను ఆక్వాహబ్‌గా తీర్చిదిద్దడంతోపాటు ఐఏఎం, ఐఐటీ, ఐఎస్ఈఆర్ వంటి పలు ప్రతిష్టాత్మక సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని లోకేష్ తెలిపారు.

### మోసానికి మారుపేరు జగన్‌రెడ్డి

మంగళగిరిలో ప్రధాని మోడీ మద్దతుతో ఎయిమ్స్ నిర్మాణం జరిగితే, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దానికి కనీసం నీరు కూడా ఇవ్వలేకపోయారని లోకేష్ ఎద్దేవా చేశారు. మాట తప్పను, మడమ తిప్పనని తన గురించి తానే డాంభికాలు పలికే ముఖ్యమంత్రిలో అపరిచితుడు ఉన్నాడని.. మోసానికి ప్యాంటు, షర్టు తొడిగితే జగన్‌రెడ్డి కనిపిస్తాడని లోకేష్ వ్యాఖ్యానించారు. తన సహజ నైజంతో.. ఒక్క ఛాన్స్ ఇచ్చిన రాష్ట్ర ప్రజలను జగన్‌రెడ్డి వంచించారని లోకేష్ ధ్వజమెత్తారు.

### యువగళం యాత్ర అనుభవంతో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు హామీ

తాను 226 రోజులపాటు 3,132 కిలోమీటర్ల మేర చేసిన యువగళం పాదయాత్రలో తెలుసుకున్న అను భవాల నేపథ్యంతో యువతకు రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చామని ప్రధానమంత్రి మోడీ దృష్టికి లోకేష్ తీసుకెళ్లారు. దేశ ప్రగతి కోసం ప్రధాని మోడీ చేస్తున్న కృషికి అండగా ఉంటామన్నారు. 'మరొకసారి మోడీ సర్కార్' అన్న నినాదం సాకారం అవుతుందని లోకేష్ వ్యాఖ్యానించారు.







# మనసంతా మంగళగిరే!

## మోడీ భుజమెక్కిన చేనేతల కండువా ◆ ప్రధానిని సత్కరించిన యువనేత

## తమపట్ల లోకేష్ శ్రద్ధకు నేతన్నల ఆనందం



మంగళగిరి (చైతన్యరథం): యువనేత నారా లోకేష్ గత వారంరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ యువగళం సభలతో సమర భేరి మోగిస్తున్నారు. రాబోయే ఎన్నికలలో యువత నిర్వహించాల్సిన పాత్రపై చైతన్యపరుస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో అనివార్యంగా మంగళగిరికి దూరంగా ఉంటున్నప్పటికీ ఆయన మనసంతా మంగళగిరిలోనే ఉంటోంది. తాజాగా రాజమండ్రిలో జరిగిన ప్రధాని మోడీ సభలో ప్రధాని నరేంద్రమోడీని మంగళగిరి చేనేత కండువా తో సత్కరించి చేనేతలపై తన ప్రేమను చాటు కున్నారు. తమపై లోకేష్ చూపుతున్న అభిమానం, ప్రత్యేక శ్రద్ధకు మంగళగిరి చేనేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి చేనేతలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్న ఉద్దేశంతో రెండేళ్ల క్రితమే సొంత నిధులతో వీవర్స్‌శాలను ఏర్పాటు చేశారు. అక్కడ అధునాతన మగ్గాలపై చేనేతలకు శిక్షణ ఇవ్వడంతోపాటు టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని, మంగళగిరి వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. మంగళగిరి చేనేతకు మళ్లీ గతవైభవం తేవాలన్న లక్ష్యంతో స్థానిక చేనేత కార్మికులను ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం వెయ్యిలోపు ఉన్న చేనేత మగ్గాలను 5వేలకు పెంచడమే తన లక్ష్యమని ప్రకటించి, ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు లోకేష్ తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి కూడా తమవంతు సహకారం అందిస్తున్నారు. మంగళగిరి చేనేత వస్త్రాలను ధరిస్తూ స్థానిక చేనేతలతో మమేకమవుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో మంగళగిరి చేనేతలు తన ఆత్మబంధువులని చెప్పిన లోకేష్, కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. అందుకే ఇప్పుడు మంగళగిరిలో ప్రతి నోటా వస్తున్న ఒకే ఒక మాట... మన మంగళగిరి... మన లోకేష్.





# సీమలో చరిత్ర సృష్టిద్దాం




- 52కి 52 స్థానాలు గెలిచేది కూటమే...
- వైసీపీపై ప్రజల కసి పోలింగ్‌లో చూపాలి
- రాయలసీమ ద్రోహి జగన్మోహన్‌రెడ్డి
- 'నార్సిస్టిక్' సైకో పాలనకు అనర్హుడు..
- జగన్‌పై నేను చేస్తున్నది.. 'క్యాష్ వారే'
- దోచినదంతా బయటకు లాగుదాం..
- ఓడించే బాధ్యత మీది.. అభివృద్ధి బాధ్యత నాది
- పాణ్యం ప్రజాగళం సభలో చంద్రబాబు పిలుపు

పాణ్యం (చైతన్యరథం): రాయలసీమ మొత్తం కూటమి అభ్యర్థులవైపు చూస్తోంది. పులివెందులలో సైతం జగన్‌కు ఎదురుగాలి వీస్తోంది. ప్రజల్లో పేరుకున్న బాధ, కసి, ఆవేదన, ఆగ్రహం మే 13న పోలింగ్ బూత్‌లో చూపించండి. సీమలో 52కి 52 స్థానాలు కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారు అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమికి ఓటు వేసి వైసీపీని భూస్థాపితం చేయాలని, సీమను అభివృద్ధి పథాన నిలిపే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం పాణ్యంలో నిర్వహించిన ప్రజాగళం ఎన్నికల సభలో చంద్రబాబు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. సభకు పెద్దఎత్తున హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రాజెక్టులన్నీ పడకేశాయి. సీమలో ఒక్క ప్రాజెక్టునైనా ముందుకు తీసుకెళ్లారా? ప్రజలకు, యువతకు ఉపకరించే ఒక్క అభివృద్ధి పథకాన్నైనా చేపట్టారా? మొత్తం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన పాలకుడు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. 'నార్సిస్టిక్' అనే మనోవైకల్యంతో బాధపడుతున్న జగన్ పాలనకు అనర్హుడు. గతంలో ఇదే మానసిక స్థితితో ఉన్న హిట్లర్, బిన్ లాడెన్, ఆఫ్ఘనిస్థన్ తాలిబన్లు, నార్త్ కొరియాలో కిమ్‌లు, ఇప్పుడు కిమ్ తాత జిమ్ జగన్‌ది కూడా ఇదే పరిస్థితి అని దుయ్యబట్టారు.

## జగన్ ఒక మానసిక రోగి...

ఒక ఎంపీని పోలీసులు హింసిస్తుంటే తాడేపల్లి కొండనుంచి చూస్తూ ఎంజాయ్ చేయడం, నంద్యాలలో ఏ కేసు లేకుండా నడిరాత్రి వచ్చి మమ్మల్ని అరెస్ట్ చేయమనడం, బాబాయిని గొడ్డలితో లేపేయ్యడం, కోడికత్తి గులకరాయి డ్రామాలు, తండ్రిలేని బిడ్డనని చెప్పుకోవడం, తన తండ్రిని ఫలానావాళ్లు చంపేశారని ఆరోపించి తరువాత వాళ్లకే ఎంపీ పదవి కట్టడంలాంటి చేష్టలన్నీ నార్సిస్టిక్ రోగంలో భాగమేనన్నారు. తన పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలకే ఐదేళ్లు దర్శనమివ్వలేదు. ఐదేళ్లు పరదాలు, బారికేడ్లు కట్టుకొని తిరగాడు. ఆయన వెళ్లే దారిలో పచ్చని చెట్లు కూడా ఉండకుండా నరికేశారు. ఆయనకు ప్రజలన్నా,చెట్లన్నా,పువ్వులన్నా భయం. ఇప్పుడు మాత్రం ఎన్నికల కోసం వస్తున్నారు. ఐదేళ్లు మీడియా ప్రశ్నిస్తుందని కేసులు పెట్టారు. ఒక్కరోజు ప్రెస్ మీట్ పెట్టని వ్యక్తి సైకో. ప్రతిపక్షాలు మాట్లాడకూడదని జీవో నెం.1 తెచ్చారు. జగన్ రోగ వైఖరితో జనం భారీగా నష్టపోయారని చంద్రబాబు దుయ్యబట్టారు.

## జె.బ్రాండ్లతో ప్రాణాలను హరించాడు

ప్రజావేదికను కూల్చి విధ్వంసంతో పాలన ప్రారంభించిన జగన్.. వేల కోట్లతో నిర్మించిన రాజధానిని పగతో నాశనం చేశాడన్నారు. రాయల సీమలో 198 ప్రాజెక్టులను రద్దు



చేశారు. పోలవరాన్ని సర్వనాశనం చేశారు. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ బాగుపడలేదు. నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు పోతే, జగన్ ఆదాయం పెరిగింది. ఆడబిడ్డల మంగళ సూత్రాలు తెగుతుంటే.. ముసిముసిగా నవ్వుకునే దుర్మార్గుడు జగన్ అని చంద్రబాబు ధ్వజమెత్తారు. 24 క్లేమోర్ మైన్స్‌తో నా మీద బ్లాస్ట్ చేస్తే సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ఏడు కొండలు దిగివచ్చి నన్ను కాపాడారు. నన్ను కూడా చంపే కుట్ర చేసిన జగన్‌కు మనిషన్నవాళ్లపై జాలి, కనికరం ఉండదని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి దోచేసిన డబ్బులపై నేను క్యాష్‌వార్ చేస్తున్నాను. ప్రజా మేనిఫెస్టోతో మీ ముందు కొచ్చాను అని చంద్రబాబు వివరించారు.

## భూమి మీది బొమ్మ జగన్‌దా?

భూమి మీది. వాటి పత్రాలపై జగన్ బొమ్మలా? ఇదెక్కడి చోద్యం? జగన్ సర్కారు కొత్తగా తీసుకొచ్చిన భూహక్కు చట్టంతో ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ప్రణాళిక వేసుకుంది. ఇప్పుడు బొమ్మలు వేస్తున్నాడు. రేపు భూములే తన అకౌంట్లో వేసుకుంటాడు. కొత్త చట్టం ప్రకారం మీ భూమికి భూహక్కు చట్టంతో పొంచివున్న ప్రమాదంపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే.. వ్యతిరేక ప్రచారం చేస్తున్నారంటూ కేసులు పెట్టడంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. పాణ్యం ప్రజాగళం సభలో జగన్ సర్కారు వైఖరిని దునుమాడుతూ.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి మాట్లాడినందుకు నాపై కేసు పెట్టారు. మాట్లాడితేనే కేసులు పెట్టారు.

**ప్రతులనే తగలబెట్టా.. ఏం చేస్తారో చేస్కోండి!**

ఇప్పుడు ప్రజల సమక్షంలో పాస్ పుస్తకంపై జగన్ బొమ్మవున్న ప్రతులనే తగులబెడుతున్నా. ఏం చేసుకుంటారో చేసుకోండని చంద్రబాబు సవాల్ విసిరారు. సభకు పెద్దఎత్తున హాజరైన ప్రజల సమక్షంలో జగన్ బొమ్మ ఉన్న పట్టాదారు పాసుపుస్తకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గెజిట్ ప్రతులను టీడీపీ అధినేత చంద్రబాబు తగులబెట్టారు. చంద్రబాబు చర్యకు ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించింది.

సంబంధించి ఏపనికైనా జగన్ పర్మిషన్ కావాలట. అందుకే నల్లచట్టం కాగితాలను తగులబెట్టాలి. మీ ఆస్తులు కొట్టేసేవాడు మీకు కావాలా? అని చంద్రబాబు ప్రశ్నించారు. సాక్షాత్తూ రెవిన్యూ ఛీఫ్ సెక్రటరీగా పని చేసిన మాజీ ఐఏఎస్ అధికారి భూములకే రక్షణ లేకుండా పోయిందని అంటూ, ఇక సామాన్య రైతుల దుస్థితిని ఊహించలేమని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కూటమి మేనిఫెస్టో సూపర్ హిట్

ప్రజా మేనిఫెస్టో మీ జీవితాలను మార్చే సూపర్ సిక్స్‌తో పాటు మరోపక్క మోదీ గ్యారెంటీతో అనుసంధానం చేస్తున్నాం. ఆడబిడ్డలకు మంచి రోజులు వస్తున్నాయి.అన్న క్యాంటీన్ రావాలన్నా, రంజాన్ తోఫా కావాలన్నా, ముస్లిం ఆడ బిడ్డలకు దుల్హన్ రావాలన్నా, పండుగ కానుకలు రావాలంటే తెలుగుదేశం రావాలి. డీఎస్సీలో అప్రెంటీస్ రద్దు చేస్తాం. ఒక్కో ఆడబిడ్డకు నెలకు రూ.1,500 ఇస్తాం. తల్లికి వందనం కింద చదువుకునే ఒక్కో విద్యార్థికి రూ.15,000 ఇస్తాం. 3 వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. కేంద్రం





ఆడబిడ్డలు లక్షాధికారులు అయ్యేందుకు పథకాలు తెచ్చారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ వచ్చే దిశగా పయనిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## కూటమిది విజన్.. జగన్‌ది పాయిజన్

బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బిడ్డ శబరిని అశీర్వదించాలి. చరితమ్మ కష్టం వస్తే పలుకుతుంది. అడ్డంవస్తే ఎదురు తిరుగుతుంది. పనుల్లో చాలా దిట్ట. వైసీపీ కబ్జా కోరులతో జాగ్రత్త. మా శబరి, చరితమ్మ దుర్గాదేవిలా మారి భూబకాసురుల అంతం చూస్తారు. కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది. ప్రజాభీష్టానికి అనుగుణంగా అభివృద్ధిని సాధించే బాధ్యత మాది అని చంద్రబాబు వివరించారు.అవినాష్‌రెడ్డి గొడ్డలి వీరుడు. ఇక్కడ ఆసుపత్రికి వచ్చి ఎన్ని నాటకాలాడారో చూశారుగా? కాటసాని కబ్జాలరెడ్డి కావాలా? కేజీఎఫ్ సినిమా మాదిరి ఇక్కడ కూడా కాటసాని గ్రావెల్ ఫీల్డ్ ఉంది. జగన్నాథ గుట్ట కొల్లగొట్టాడు. జర్నలిస్టుల భూములు కబ్జా చేశాడు. నాటు సారా, సెటిల్‌మెంట్లు చేశాడు. దాడులు చేయించాడు. పాణికేశ్వర స్వామి భూములు కబ్జా చేశాడు. నకిలీ పత్రాలు సృష్టించారు. గజ్జల కొండలో కోట్ల విలువ చేసే గ్రావెల్ తవ్వేశాడు. ముజాఫర్ నగర్‌లో 524 సర్వే నెంబర్‌లో మసీదుకు చెందిన 2 ఎకరాలు కబ్జా చేశాడు. భూమి కోసం పోరాడిన ముస్లింని బెదిరించారు. ప్రశ్నించినందుకు ఈనాడు కార్యాలయంలపై దాడులు చేశాడు. మొత్తంగా వైసీపీ ఓ పాయిజన్. కూటమి అభ్యర్థులుగా బరిలోవున్న ఇద్దరు దుర్గామాతలు కబ్జాలరెడ్డిని రాజకీయ భూస్థాపతం చేయడం ఖాయం అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## పాణ్యం నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

ఈ ప్రాంతంలో రెండు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రోజు నీళ్లు ఇస్తాం. హంద్రీనీవా నుంచి లిఫ్ట్ ఏర్పాటు చేసి ఓర్వకల్లులో కల్లూరు మండలానికి నీళ్లిస్తాం. అలగనూరు రిజర్వేషన్‌ను ప్రత్యేక కెనాల్ ద్వారా గడివేముల మండలానికి, పెసలవాయి కెనాల్‌కి నీటిని అనుసంధానం చేస్తాం. దీనిద్వారా గడివేముల, గండిఆత్మకూరు, నంద్యాల మండలంలో 30వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఓర్వకల్లులో పరిశ్రమలువస్తాయి. వైసీపీని ఓడించడానికి ప్రజలందరూ సిద్ధమా? పట్టుదల, సంకల్పంతో వైసీపీని చిత్తు చిత్తు ఓడించడానికి ముందుకు వెళ్లాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# వైసీపీది అవినీతి తంత్రం - ఎన్డీయేది అభివృద్ధి మంత్రం



- రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, మద్యం మాఫియా పాలన
- అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకున్న వైసీపీ ప్రభుత్వం
- దోపిడీ నుండి విముక్తి కోసం ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించాలి
- అనకాపల్లి బహిరంగ సభలో ప్రధాని మోదీ

అనకాపల్లి, చైతన్యరథం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ల్యాండ్, శాండ్, మద్యం మాఫియా పాలన సాగిస్తోందని, ఎన్డీయే మంత్రం అభివృద్ధి కాగా, వైసీపీ మంత్రం మాత్రం అవినీతి అని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. సోమవారం అనకాపల్లిలో నిర్వహించిన ఎన్డీయే ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ..టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అంతా అవినీతే తప్ప అభివృద్ధి అనేది లేదన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను, పథకాలను అందిస్తే వైసీపీ ప్రభుత్వం మాత్రం వాటిల్లో అవినీతి చేయడానికి ఆస్కారం లేని కారణంగా అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుందని అన్నారు. రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్న వైసీపీ పాలన నుండి విముక్తి కోసం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్లలో ఎన్డీయే పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, చంద్రమండలం దక్షిణ ప్రాంతంపై దిగిన దేశంగా అవతరించిందని చెప్పారు. కానీ ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచి పోయిందని, ఇక్కడా ఆర్థిక వృద్ధి పరుగులెత్తాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సి ఉందన్నారు. వైసీపీ పాలనలో ఏపీ సంస్కృతిపైనా దాడులు జరుగుతున్నాయని, దేవుడి విగ్రహాలను విరగ్గొట్టారని, ఎన్డీయే ప్రభు త్వం అధికారంలోకి రాగానే ఆంధ్ర సంస్కృతిని పరి రక్షిస్తామని, దేవాలయాలను కాపాడతామని ప్రధాని మోదీ హామీనిచ్చారు.

### ఎన్డీయే పాలనలో ఏపీ అభివృద్ధికి కృషి

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎంతో చేసిందని ప్రధాని మోదీ చెప్పారు. అనకాపల్లి నుండి ఆనందపురం వరకు ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మించామన్నారు. రాయపూర్ నుండి విశాఖ వరకు ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంలో ఉందన్నారు. కోల్‌కత్తా నుండి చెన్నై వరకు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ హైవే ఈ ప్రాంతం నుండే వెళుతుందన్నారు. 2014 నాటికి ఏపీలో 4 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు మాత్రమే ఉండగా ఇప్పుడవి 9 వేల కిలోమీటర్లకు పెరిగాయని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం ఏపీలోని యువత కోసం పనిచేస్తోందన్నారు. ట్రిపుల్ ఐటీ, ఐఐఎం, ఐసర్, ఐఐటీ లాంటి జాతీయ విద్యా సంస్థలను ప్రారంభించామన్నారు. పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ పార్క్ ప్రతిపాదించామన్నారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు వెయ్యి కోట్ల రూపాయల సహాయం అందించామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని, వారికిచ్చే బీమా మొత్తాన్ని పెంచిందని చెప్పారు.

### అభివృద్ధిని అడ్డుకున్న వైసీపీ ప్రభుత్వం

ఎన్డీయే ప్రభుత్వం ఏపీ కోసం ఎన్నో కార్యక్రమాలు, పథకాలు చేపట్టినా వైసీపీ ప్రభుత్వం మాత్రం వాటిని అమలు చేయకుండా అడ్డుపడిందన్నారు. విశాఖ కేం ద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు తాము ఆమోదం తెలిపితే రైల్వేజోన్ కార్యాలయం కట్టడానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం భూమి ఇవ్వలేదని అన్నారు. పేదల గృహ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం రాష్ట్రానికి 24 లక్షల గృహాలను మంజూరు చేయగా వాటిలో సగం కూడా పూర్తి చేయ లేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ ప్రభుత్వం 15వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తే ఆ ప్రాజెక్ట్‌నూ పూర్తి చేయలేదన్నారు. తన తండ్రి నుండి రాజకీయ వారసత్వాన్ని తీసుకొని పదవిని అనుభవి స్తున్న జగన్‌రెడ్డి... ఆ తండ్రి ప్రారంభించిన ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి ప్రాజెక్ట్‌ను కూడా పూర్తి చేయలేద న్నారు. అనకాపల్లితోపాటు ఆంధ్రాలో చెరుకు రైతులు ఎక్కువగా ఉన్నారని, వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణం గా చక్కెర పరిశ్రమలన్నీ మూతపడ్డాయని, కానీ తాను చెరుకు రైతులకు పూర్వ వైభవాన్ని తీసుకువస్తానని చెప్పారు. పెట్రోల్లో ఇథనాల్ కలిపే పని చేస్తున్నామని, దీని వల్ల చెరుకు రైతులకు ఏడాదికి 8 వేల కోట్ల రూపాయల ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఏపీలో కాంగ్రెస్ పోయి వైసీపీ వచ్చినా ప్రజలకు ప్రయోజనం చేకూరలేదని, కాంగ్రెస్ మాదిరే వైసీపీ కూడా అవినీతి మాఫియా పాలన కొనసాగిస్తోం దన్నారు. రాష్ట్రంలో దోపిడీ పాలనను అంతమొందిం చేందుకు, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీ యే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.



### అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తా: నాగబాబు

అంతకు ముందు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని జగన్ వంచించాడని, ఈ ప్రాంతంలో 8 లక్షల ఎకరా లకు సాగునీరు, తాగునీటి, పారిశ్రామిక అవసరాలు తీర్చే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును అటకెక్కిం చాడని విమర్శించారు. ఆయనకు నిజంగా ఈ ప్రాం తంపై ప్రేమే ఉంటే సుజల స్రవంతిని సకాలంలో పూర్తి చేసి రైతాంగం కళ్లల్లో ఆనందం నింపేవాడన్నారు. వైసీపీ నాయకులకు ఈ ప్రాంతంలో ఉన్న గనులు, భూములపై ఉన్న శ్రద్ధ ప్రజల కష్టాలు తీర్చడంలో లేదన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే అభివృద్ధి, సంక్షే మాన్ని సమతుల్యంగా అందిస్తామన్నారు. యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, సకాలంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని అన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో నడ వాలంటే కేంద్రంలో మోదీ సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో అయోధ్యలో రామమందిరం నిర్మిస్తే... వైఎస్ జగన్ పాలనలో శ్రీరామచంద్రుడి విగ్రహానికి శిరచ్ఛేదనం జరిగింద న్నారు. వందలాది దేవతామూర్తుల విగ్రహాలను అపవిత్రం చేశారని, ఆలయ రథాలు తగలబెట్టారని అన్నారు. పరిపాలన అంటే పల్లీ ఆడుకోవడం అను కునే ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రానికి శాపమన్నా రు. విశాఖను, మన్యాన్ని డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చేసి, యువతను గంజాయికి బానిసలుగా చేశారని నాగబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## నా ప్రియమిత్రుడు చంద్రబాబుకు ధన్యవాదాలు

**- ప్రధాని మోదీ ట్వీట్**

సోషల్ మీడియాలో తనకు స్వాగతం పలికిన టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ సోమవారం ఏపీలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆయన రాజమండ్రి, అనకాపల్లి సభల్లో పాల్గొన్నారు. రాజమండ్రి సభలో ప్రధాని మోదీ పాటు పురందేశ్వరి, నారా లోకేష్, పవన్ కల్యాణ్ పాల్గొనగా... అనకాపల్లి సభలో మోదీతో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్నారు.ఐదాగా, మోదీ ఏపీ పర్యటన నేప థ్యంలో చంద్రబాబు ఆయనకు సోషల్ మీడియా ద్వారా స్వాగతం పలికారు.

మోదీ రాజమండ్రి వస్తున్న సమయంలో చంద్రబాబు నంద్యాల జిల్లా పాణ్యంలో ఉన్నారు. ఏపీ ప్రజలు మీ రాక కోసం, మీ ఉత్తేజభరిత ప్రసంగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రధాని మోదీని ఉద్దేశించి చంద్రబాబు ట్వీట్ చేశారు. అందుకు ప్రధాని మోదీ కూడా ఓట్వీట్‌ద్వారా బదులిచ్చారు."నా ప్రియ మిత్రు డు చంద్రబాబుకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ చేరుకుని ఎన్డీఏ కూటమి సభలో పాల్గొనేందుకు రాజమండ్రి వెళ్లే మార్గంలో ఉన్నా ను. ఆ తర్వాత అనకాపల్లిలో మరో సభ ఉంది. ఏపీ మద్దతు మొత్తం ఎన్డీఏకే.. అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.



# కొత్త డీజీపీ హరీష్ గుప్తా

అమరావతి: రాష్ట్ర నూతన పోలీస్ బాస్‌గా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఇప్పటివరకు డీజీపీగా వ్యవహరించిన కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిని ఈసీ బదిలీ చేసిన నేపథ్యంలో, ఏపీ కొత్త డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను నియమిస్తూ ఎన్నికల సంఘం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డికి ఈసీ సమాచారం అందించింది. సీఎస్ ఉత్తర్వుల మేరకు డీజీపీగా హరీష్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు. కాగా రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేసిన ఈసీ, ముగ్గురు సీనియర్ అధికారుల జాబితా పంపాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దాంతో, ఏపీ ప్రభుత్వం సీనియారిటీ ప్రకారం ద్వారకా తిరుమలరావు, హరీష్ కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్‌ల పేర్లను సిఫారసు చేసింది. ఎన్నికల సంఘం ఈ జాబితా నుంచి హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎంపిక చేసింది. హరీష్ కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శిగా ఉన్నారు.

## చంద్రబాబుపై జగన్ విమర్శలను తప్పుబట్టిన ఈసీ

- కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని స్పష్టీకరణ
- పునరావృతం చేయొద్దని జగన్‌కు హెచ్చరిక

ఢిల్లీ:ఎన్నికల ప్రచారసభల్లో టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఎం జగన్ చేస్తున్న పరుష వ్యాఖ్యలపై ఈసీ సీరియస్ అయింది. సిద్ధం సభల్లో చంద్రబాబు,జనసేనాని పవన్‌కళ్యాణ్‌పై జగన్‌చేసిన అనుచిత వ్యాఖ్యలను ఈసీ తప్పుపట్టింది. జగన్ వ్యాఖ్యలు ఎన్నికల నియమావళికి కచ్చితంగా విరుద్ధమని స్పష్టం చేసింది. ఇకపై ఇటువంటి తప్పులు పునరావృతం చేయవద్దని జగన్‌ను ఈసీ హెచ్చరించింది.

# మీ భూమి మీది కాకుండా పోతుంది

## - ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు

అమరావతి: ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వల్ల ప్రమాదకర పరిణామాలు తలెత్తుతాయని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. తాను కూడా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ బాధితుడిని అంటూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌ను చంద్రబాబు రీ పోస్ట్ చేశారు. సీఎం కార్యాలయంలో పని చేసిన ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇలా ఉంటే... ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటో ఊహించండన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం అమల్లోకి వస్తే మీ భూమి, మీ స్థలం, మీ పొలం మీది కాదని అన్నారు.

### నేను ప్రత్యక్ష బాధితుడిని: పీవీ రమేష్

మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు తాను కూడా బాధితుడిగా మారానని తెలిపారు. తాను ప్రత్యక్ష బాధితుడిని అని చెప్పారు. కృష్ణా జిల్లా విన్నకోట గ్రామంలో చనిపోయిన తన తల్లిదండ్రుల పట్టా భూములను మ్యుటేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించారని పీవీ రమేష్ తెలిపారు. తహసీల్దార్ తన దరఖాస్తును తిరస్కరించారని చెప్పారు. ఆర్డీఓ పోస్ట్ ద్వారా పంపిన పత్రాలను తెరవకుండానే తిరిగి ఇచ్చేశారని తెలిపారు. తన తల్లిదండ్రుల భూములపై తనకు హక్కులు నిరాకరిస్తున్నారని విమర్శించారు. ఐఏఎస్ అధికారిగా 36 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు సేవలందించిన ఓ అధికారి పరిస్థితే ఇలా ఉంటే... సామాన్య రైతుల దుస్థితిని ఊహించలేమన్నారు.

# జగన్ సేవలో తరిస్తున్న.. అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డి అవుట్!

## - బదిలీ చేసిన ఈసీ

అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ వైసీపీ అరాచకాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్న పోలీసు అధికారులపై ఈసీ వరుసగా వేటు వేస్తోంది. ఆదివారం రాష్ట్ర డీజీపీని బదిలీ చేసిన ఈసీ.. సోమవారం అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డిపై వేటు వేసింది. ఆయనకు ఎన్నికల ప్రక్రియతో సంబంధం లేదని పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశించింది. కింది స్థాయి అధికారికి వెంటనే బాధ్యతలను అప్పగించి రిలీవ్ కావాలని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు అయ్యేంత వరకు ఆయనకు ఎన్నికలకు సంబంధించిన విధులను అప్పగించవద్దని ఆదేశించింది. సోమవారం రాత్రి 8గంటల లోపు ముగ్గురు అధికారుల పేర్లతో ప్యానల్ పంపాలని ఆదేశాలు జారీచేసింది. డీఐజీ అమ్మిరెడ్డి అధికార వైసీపీకి ఆయన సహకరిస్తున్నారని విపక్ష కూటమి నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా చూపారు. ఈ నేపథ్యంలో ఈసీ చర్యలు తీసుకుంది. గత నెలలోనే అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్‌ను ఈసీ బదిలీ చేసింది. ఆయన స్థానంలో అమిత్ బర్దర్‌ను నియమించింది. అమ్మిరెడ్డి వైసీపీ ప్రభుత్వంలో జగన్ చట్టాలను అమలు



చేయడంలో సిద్ధహస్తుడుగా పేరు తెచ్చుకున్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి మనుషులు ఎవరినీ లెక్కచేయకుండా అరాచకాలకు పాల్పడుతున్నా, దాడులు చేస్తున్న వైసీపీ నేతల జోలికి వెళ్లకుండా బాధితులపైనే కేసులు పెట్టిస్తున్నారు. రోజు రోజుకు పుంగనూరులో పరిస్థితి దిగజారుతూండటం.. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వైనం వివాదాస్పదం కావడంతో అమ్మిరెడ్డిని బదిలీ చేశారు. అమ్మిరెడ్డి డైరెక్ట్ ఐపీఎస్ కాదు. ప్రమోటెడ్ ఎస్పీ. ఈ ఐదేళ్లలో ఆయన డీఐజీ వరకూ వచ్చేశారు. ఎంతో మంది సీనియర్ అధికారులు ఉన్నా జగన్‌రెడ్డి ఏరి కోరి ఈయననే అనంతపురం డీఐజీగా నియమించారు. గతంలో ఎంపీ రఘురామకృష్ణరాజును అరెస్టుచేసి, సీఐడీ కస్టడీలో దాడి చేసినప్పుడు గుంటూరు ఎస్పీగా అమ్మిరెడ్డే ఉన్నారు. అన్ని రకాల తప్పులకు పాల్పడ్డారు. గుంటూరు ఎస్పీగా ఉన్న సమయంలో టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తల్ని అర్ధరాత్రి ఇళ్ల మీదకు పోలీసుల్ని పంపి అరెస్ట్ చేయించేవారు. రఘురామ ఇష్యూతో ఆయనను బదిలీచేసి, కొన్నాళ్ల డీజీపీ ఆఫీసులో పోస్టింగ్ ఇచ్చారు. తర్వాత డీఐజీని చేసి అనంతపురం పంపారు. అమ్మిరెడ్డి ఇన్నాళ్లూ హద్దే లేనట్లుగా వైసీపీకి సేవ చేశారు. ఇప్పుడు ఎన్నికలకు సంబంధం లేదని పోస్టింగ్ లోకి వెళ్లబోతున్నారు. పోలింగ్ కు వారం ముందు ఈ పరిణామం కీలకమే.

ఇలాఉంటే అనంతపురం అర్బన్ డీఎస్పీగా టీవీవీ ప్రతాప్ కుమార్ ను, రాయచోటి డీఎస్పీగా రామచంద్రరావును నియమిస్తూ ఈసీ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అధికార పార్టీ తొత్తులుగా పనిచేస్తున్న రాయచోటి, అనంపురం అర్బన్ డీఎస్పీలను ఆదివారం ఈసీ బదిలీ చేసిన విషయం తెలిసిందే.

# జగన్‌పై మోడీ దాడి

*గత మార్చిలో ప్రధాని మోడీ ఆంధ్రకు వచ్చి చిలకలూరిపేట ప్రజాగళం ఉమ్మడి సభ ముగించుకుని వెనక్కి బయలుదేరినపుడు -తెలుగుదేశం క్యాడర్ గట్టిగా చెప్పకున్నా.. మనసులో ఎక్కడో ఏదో చిన్న అసంతృప్తి పొడసూపిందన్నది నిజం. అదేంటంటే, జగన్ మీద మోడీ ఇంకాస్త గట్టిగా మాట్లాడుంటే బాగుండేదేమోనని...! సోమవారం జరిగిన మోడీ రెండు సభలతో ఆ అసంతృప్తి ఎగిరిపోయింది. మోడీ తెలుగుదేశం కార్యకర్తలకి షడ్రశోపేతమైన విందు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. గత ఐదేళ్లుగా తెలుగు ప్రజలు ఎన్ని బాధలు పడుతున్నారో, ఆ బాధలన్నీ తన నోట పలికించారు. జగన్‌మీద రెండు సభల్లో పెనుదాడి చేసి, ఒక్క విషయం కూడా వదలకుండా, అమరావతి మూడు రాజధానుల నుంచి, లాండ్, శాండ్, లిక్కర్ దాకా; అప్పులతో ఖజానా ఖాళీ దగ్గర నుంచి పోలవరం జాప్యం దాకా జగన్‌పై విరుచుకుపడ్డారు. మోడీ అంబులపొదిలోనుంచి వస్తున్న ఒక్కో అస్త్రం సూటిగా జగన్‌ని కొడుతుంటే ఇది కదా మేము కోరుకొంది అంటూ తెలుగుదేశం కార్యకర్తలు ఉల్లాసంగా మోడీకి జైకొట్టారు.*

*రాజమండ్రి సభ ప్రారంభంలోనే, ఈ ఎన్నికల్లో ప్రజలు వైసీపీని పూర్తిగా తిరస్కరిస్తారంటూ మొదలుపెట్టారు మోడీ. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనం పట్టించిందంటూ అస్త్రాలు సంధించారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉండేది అంటూ చెరుకు రసంతో మొదలుపెట్టారు. జగన్ ఐదేళ్ల హయాంలో పాలన పట్టాలు తప్పింది అంటూ ఒక్కొక్క అస్త్రం వదలసాగారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టింది అంటూ, వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప రాష్ట్ర ఆర్థిక నియంత్రణ తెలియదు, రాష్ట్రా ఖజానాను వైసీపీ ప్రభుత్వం ఖాళీ చేసింది అని అందరి నోళ్లో ఐదేళ్ళ నుంచీ వస్తున్న మాటను తన నోట్లోనుంచి వెలువరించారు.*

*వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా, అవినీతి వందశాతం అని చెప్తూ కేంద్ర ప్రాజెక్టుల అమలును వైసీపీ ప్రభుత్వం జాప్యం చేసింది అని సూటిగా చెప్పేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరం అంటూ తాను ఎవరి వైపో చెప్పేశారు. ఆంధ్రాలో మద్యనిషేధం పేరు చెప్పి అధికారంలోకి వచ్చారు వైసీపీ వాళ్ళు అని చెప్తూ, అధికారంలోకి వచ్చాక మద్యం సిండికేట్‌గా తయారయ్యారు అంటూ మద్యంపై లక్షల కోట్లు సంపాదించిన జగన్‌ని నేరుగా కడిగేశారు.*

*అనకాపల్లి సభలో జగన్ మీద మోడీ దాడి మరింత పదునెక్కింది. ఆంధ్రా కోసం కేంద్రం అనేక కార్యక్రమాలు చేపడితే వైసీపీ ప్రభుత్వం మాత్రం ఏమీ చేయడం లేదు అని తన దండ యాత్ర మొదలెట్టారు. ఎన్డీఏ మంత్రం అభివృద్ధి.. అభివృద్ధి.. అభివృద్ధి అయితే వైసీపీ మంత్రం అవినీతి, అవినీతి, అవినీతి అని ప్రాసతో వ్యంగ్యంతో వైకాపా పార్టీని సర్ఫ్ వేసి కడిగేశారు. కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది అని సూటిగా ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్ కార్యాలయానికి వైసీపీ ప్రభుత్వం భూమి కూడా ఇవ్వలేదు అని చెప్పి పొడిచారు.*



నీలయపాలెం విజయ్‌కుమార్
అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ

*అనకాపల్లిలో మోడీ విమర్శలు మరింత పదునెక్కాయి. జగన్‌ను సూటిగా టార్గెట్ చేస్తూ, జగన్ తండ్రి వారసత్వం తీసుకొంటే సరిపోదు, సాగు నీటి ప్రాజెక్టులు కూడా నిర్మించాలి కదా, కేంద్రం పోలవరం కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చింది. అయినా ఏ పురోగతి లేదు అంటూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు పోలవరం ప్రాజెక్టును పక్కన పడేసిన జగన్‌ని నేరుగా దునుమాడేసారు. పోలవరం నిర్మాణాన్ని మాత్రం జగన్ అడ్డుకుంటున్నారు అంటూ తీవ్ర విమర్శలు చేసారు మోడీ జగన్ మీద., కేంద్రం భారీగా లక్ష ఇళ్లు ఇచ్చినా ఈ ప్రభుత్వం సగం కూడా నిర్మించలేదు అంటూ హౌసింగ్ మీద జగన్ పెద్ద పెద్ద మాటలను ఒక్క చేత్తో కొట్టిపడేశారు.*

*అంతకు ముందు రాజమండ్రిలో వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్‌తో పరిగెత్తింది అని మొహంమీద వాళ్ళ అవినీతిని దుమ్మెత్తిపోశారు. అమరావతిని ప్రస్తావిస్తూ మూడు రాజధానులు చేస్తామన్నారు..*

*ఒక్కటీ వేయలేదు కానీ మూడు రాజధానులు పేరిట ఏపీని లూటీ చేశారు అని సూటిగా సుత్తి లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తన మనసుని తెలియజెప్పారు.*

*ఏపీలో అనేక చక్కెర పరిశ్రమలు మూతపడ్డాయి, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చెరకు రైతులు ఇబ్బంది పడుతున్నారు, డబుల్ ఇంజిన్ సర్కార్‌తో చెరకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాం అంటూ అనకాపల్లి చెరకు రైతులకు హామీ ఇచ్చారు. మత్స్యకారులకు బీమా అందిస్తామని మేనిఫెస్టోలో చెప్పాం, ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేశాం అంటూ ఆ ప్రాంత మత్స్యకారులకు స్వాంతన చేకూర్చారు.*

*ఆంధ్రాలో శాండ్, ల్యాండ్ మాఫియా విజృంభిస్తున్నాయి అంటూ ఐదేళ్లుగా ఆంధ్ర ప్రజలు చెబుతున్న బాధలతో తానూ గొంతు కలిపారు. ఆంధ్రాలోని దేవాలయాలపై దాడులు గురించి తీవ్రస్వరంతో హెచ్చరిస్తూ కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాలను రక్షిస్తాం అని జగన్‌ను నేరుగా విమర్శించారు.*

*మోడీ మీటింగ్‌ని తెలుగు రాష్ట్రాల్లో వుండే అన్నీ ఛానళ్ళు ప్రత్యక్ష ప్రసారం చేస్తే ఒక్క సాక్షి చానెల్ మాత్రమే అసలు ఒక సెకండ్ కూడా ప్రసారం చెయ్యలేదంటే, జగన్ మీద మోడీ ఎంత తీవ్రంగా దాడి చేసారో అర్థం చేసుకోవచ్చు. రాజమండ్రి, అనకాపల్లి మీటింగ్‌ల నుంచి ఈ రోజు ఇళ్ళకి తిరిగి వెళ్తున్న తెలుగుదేశం కార్యకర్తలు మొహాలు వెలిగిపోయాయి, కడుపులు నిండిపోయాయి.*

# ప్రచారంలో దూసుకుపోతున్న నారా రోహిత్

- అభివృద్ధి కాదని విధ్వంసానికి ఓటు వేసి నష్టపోయాం
- తప్పును సరిదిద్దుకునే అవకాశం ఇప్పుడు వచ్చింది
- ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ ద్వారా కోట్లు కొట్టేసిన దుర్మార్గుడుకి గుణపాఠం చెబుదాం
- గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే సమర్థుడు చంద్రబాబును సీఎం చేద్దాం
- ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో పేదల భూములను కొట్టేయాలని చూస్తున్న కబ్జాదారుడు జగన్‌రెడ్డి
- ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ, కైకలూరు రోడ్ షోలో నారా రోహిత్ ఉద్ఘాటన



ఉమ్మడి కృష్ణా జిల్లా: తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ చేపట్టిన మన కోసం మన నారా రోహిత్ పర్యటన మూడో రోజు సోమవారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో కొనసాగింది. మొదటగా నందిగామ నియోజక వర్గంలో పర్యటించి రోడ్ షో నిర్వహించిన నారా రోహిత్‌కు కూటమి నేతలు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలతో మహిళలు నారా రోహిత్‌ను సత్కరించారు. అనంతరం చందర్లపాడులో నిర్వహించిన బహిరంగ సభలో నారా రోహిత్ పాల్గొన్నారు.

## రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి

చందర్లపాడు బహిరంగ సభలో నారా రోహిత్ మాట్లాడుతూ... అభివృద్ధి చేసే నాయకుడిని కాదని విధ్వంసం చేసే రాక్షసునికి ఓటేసి గత ఎన్నికలలో మనం మోసపోయామన్నారు. ఓటేసిన తప్పుకి ఐదేళ్లు శిక్ష అనుభవించాం.. ఇప్పుడు ఆ తప్పును సరిదిద్దుకునే అవకాశం ఓటు అనే ఆయుధం ద్వారా మనకు వచ్చిందన్నారు. ఒక్కసారి ఓటేసినందుకే రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోయింది. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీపడే స్థాయికి చంద్రబాబు తీసుకువెళ్ళారు. కానీ నేడు జగన్‌రెడ్డి నిర్వాకం వలన చిన్న రాష్ట్రాలతో కూడా పోటీ పడలేక పోతున్నాం. ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నాం. రాష్ట్రంలో అవినీతి, దోపిడి, అరాచకాలు తప్ప ఉద్యోగ కల్పనలేదు.. చంద్రబాబు ఎంతో కష్టపడి తీసుకొచ్చిన కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేసిన కీచకుడు జగన్మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ మాఫియాతో వేల కోట్లు దోచుకున్న దుర్మార్గుడు జగన్మోహన్‌రెడ్డి. కొత్తగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి మన భూములను కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్న కబ్జాదారుడు జగన్మోహన్‌రెడ్డి. మరోసారి అవకాశం ఇస్తే మన ఆస్తులు మన సొంతం కాకుండా పోతాయి. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఉత్తుత్తి బటన్‌లు నొక్కి ప్రజలను మోసం చేస్తున్నాడు. వైసిపి పాలనలో అన్ని వర్గాలపై, ముఖ్యంగా దళితులపై దాడులు పెరిగాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు వరప్రసాద్ అనే వ్యక్తికి శిరోముండనం చేశారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపేశారు.. పెళ్లి కానుక, చంద్రన్న కానుకలు, దళితులకు విదేశీ విద్య వంటి ఎన్నో సంక్షేమ పథకాలను దూరం చేశారు.. పేదవారికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను ఆపేశారు. అవన్నీ తిరిగి మళ్లీ అమలు చేయాలంటే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలి. మీరందరూ మే 13న ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య, ఎంపీ అభ్యర్థి కేసినేని చిన్నికి ఓటు వేసి గెలిపించాలి" అని నారా రోహిత్ కోరారు.

హాస్య నటుడు రఘు మాట్లాడుతూ: సునామి చూడలేదు, మిడతల దండు చూడలేదు, కానీ పసుపు సైన్యం కనబడుతోంది.. చందర్లపాడు పసుపు సైన్యంగా మారిపోయిందన్నారు.. రాష్ట్రంలో అభివృద్ధి లేదు, నిరుద్యోగులకు ఉపాధి లేదు, తాగునీరు లేదు, వ్యవసాయానికి సాగునీరు లేదు, అవసరమా ఇలాంటి అసమర్థ ప్రభుత్వం. రాష్ట్రాన్ని బాగుచేసే సమర్థవంత మైన చంద్రబాబునాయుడుని గెలిపించుకుందాం.. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

## కైకలూరులో రోహిత్ రోడ్ షో...

అనంతరం కైకలూరులో నారా రోహిత్ రోడ్ షో నిర్వహించారు. నారా రోహిత్ ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ... "కైకలూరులో ఏదైనా అభివృద్ధి జరిగిందా అంటే అది కామినేని శ్రీనివాస్ మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లోనే జరిగింది. 2019లో అరాచక పాలన ఏర్పడ్డాక అభివృద్ధి నిలిచిపోయింది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ లేదు. రోడ్లు దారుణంగా ఉన్నాయి. ప్రజలు ఈ దుస్థితికి రావడానికి కారణం జగన్ రెడ్డి ప్రభుత్వమే. నిలిచిపోయిన అభివృద్ధి తిరిగి గాడిలో పడాలన్నా, యువతకు ఉద్యోగాలు, ఉన్నత విద్య అందాలన్నా చంద్రబాబు సీఎం అయితేనే సాధ్యం. అందుకు ప్రజలు చేయాల్సిందల్లా తెలుగుదేశం, జనసేన బలపరిచిన బిజెపి కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌కు కమలం గుర్తుపైన, జనసేన, బిజెపిలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్డు షోలలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కన్వీనర్ అట్లూరి నారాయణరావు, తాడి కొండ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీపై విషం చిమ్మేందుకు మరో కుట్ర!

- ఎప్పుడో జరిగిన తుఫాన్ నష్టానికి ఇప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తారట
- విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటూ ఇప్పుడే గుర్తొచ్చింది
- నిధుల విడుదల కోసం ఈసీ అనుమతి కోరిన సీఎస్
- వాయిదా వేసుకోవాలన్న ఈసీ
- ఎన్నికల ముందు ఈసీ ఒప్పుకోదని తెలిసీ డ్రామాలు
- రైతులు, విద్యార్థులకు డబ్బులిద్దామనుకుంటే టీడీపీ అడ్డుకుందని దుష్ప్రచారం చేసే ఎత్తుగడ

అమరావతి: ఎన్నికలు దగ్గర పడుతుండటంతో వైసీపీ ప్రభుత్వం కొత్త ఎత్తుగడకు తెరదీసింది. మరోసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని పలు కుయుక్తులకు పాల్పడుతోంది. ఇందులో భాగంగానే ప్రతిపక్షాలపై విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తోంది. రైతులకు, విద్యార్థులకు తాను డబ్బులిస్తుంటే ఈసీకి ఫిర్యాదు చేసి ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పే కుట్రకు తెరలేపింది. ఎప్పుడో తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఇప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని కేంద్ర ఎన్నికల సంఘానికి సీఎస్ జవహర్‌రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న స్క్రీనింగ్ కమిటీ ప్రతిపాదనలు పంపించింది. అదే విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇస్తామని కూడా ప్రతిపాదనలు పంపించింది. ఎన్నికలు వారంలో ఉండగా నిధుల విడుదలకు ఈసీ ఒప్పుకోదని తెలిసే ఈ నాటకం మొదలెట్టింది. అనుకున్నట్లుగానే ఈ రెండు పథకాలకు ఇప్పుడు నిధులు విడుదల చేయొద్దని ఈసీ స్పష్టం చేసింది. సీఎస్ జవహర్‌రెడ్డి వెనుకుండి ఈ తతంగమంతా నడిపారు. ఈ రెండింటినీ కేంద్ర ఎన్నికల సంఘం నిలిపివేయడంతో రైతులు, విద్యార్థులకు ప్రభుత్వం సాయం ఇస్తుంటే కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పి ప్రతిపక్షాలు వీటిని ఆపివేయించాయని నీలి, కూలి మీడియాలో దుష్ప్రచారం చేయటమే ఈ డ్రామా వెనుక ముఖ్య ఉద్దేశం.

2023 ఖరీఫ్ సీజన్‌లో కరవు కారణంగా 6,95,897 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రతిపాదనలిచ్చాయి. సీఎస్ జవహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన స్క్రీనింగ్ కమిటీలో ఈ అంశంపై చర్చించి ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించేందుకు ఎన్నికల సంఘం ఆమోదం కోసం పంపారు. అయితే ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ ఇన్‌పుట్ సబ్సిడీ నిలుపుదల చేయాలని ఈసీ ఆదేశించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.640 కోట్ల విద్యా దీవెన పథకం నిధుల విడుదల పైనా స్క్రీనింగ్ కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకూ నిధుల విడుదల వాయిదా వేయాలని ఈసీ సూచించింది. ఎప్పుడో జరిగిన నష్టానికి ఎన్నికలకు వారం రోజులు ముందు పరిహారం ఇవ్వడం ఏమిటని వైసీపీ ప్రభుత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ప్రశ్నించింది. ఎన్నికలు అయిపోయాక ఆ నష్ట పరిహారం ఇవ్వాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా ప్రస్తుతం నిలిపి వేయాలని ఈసీ ఆదేశించింది.

# నేటి నుండి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మంగళవారం నుండి రెండు రోజులపాటు కుప్పం నియోజకవర్గంలో పర్యటించి, చంద్రబాబు తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. మంగళవారం శాంతిపురం మండలంలో ర్యాలీ నిర్వహించి, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. బుధవారం కుప్పం, రామకుప్పం మండలాల్లో మహిళలు, వివిధ సామాజికవర్గాలతో ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేస్తున్నారు. ఈ దిశగా కుప్పం ప్రజలను చైతన్యవంతం చేయడానికి భువనేశ్వరి కృషి చేస్తున్నారు.



## వరుస పరిణామాలతో

# వైసీపీలో ఉక్కపోత

- ఇటు మోదీ, షా ఘాటు విమర్శలు
- అటు ఈసీ వరుస షాక్‌లు
- ఎన్నికల ముందే చేతులెత్తేసిన లీడర్లు, క్యాడర్
- అభ్యర్థుల్లో ఓటమి భయం
- దిక్కుతోచని జగన్



ఎన్నికలవేళ వరుసగా జరుగుతున్న పరిణామాలతో వైసీపీ నేతల్లో ఉక్కపోత మొదలయింది. బహిరంగ సభల్లో బీజేపీ పెద్దలు చేస్తున్న ఘాటు విమర్శలతో వైసీపీ నేతల్లో కల్లోలం రేగుతోంది. అమిత్ షా, మోదీ ప్రసంగాలు వైసీపీ అభ్యర్థులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ధర్మవరం సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజమండ్రి, అనకాపల్లిలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా ఏపీలో హీట్ పుట్టించాయి. ఈ సభల్లో కేంద్ర నాయకత్వం వైసీపీ సర్కార్ పై విరుచుకుపడింది. ఇటు చూస్తే ఈసీ వరుసగా షాక్‌ల మీద షాకులిస్తోంది. డీజీపీతోపాటు, వైసీపీతో అంటకాగుతున్న పలువురు పోలీసు అధికారులను వరుసపెట్టి బదిలీ చేస్తోంది. ఒకవైపు ఈసీ షాకులు.. మరోవైపు బీజేపీ పెద్దల మాటల మంటలు వైసీపీకి ఊపిరాడకుండా చేస్తున్నాయి. జగన్ సర్కారు అవినీతిమయమంటూ అమిత్ షా, నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకు పడటం వైసీపీ నాయకత్వానికి మింగుడు పడటం లేదు. ఐదేళ్లలో ఎప్పుడు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడని బీజేపీ అగ్రనాయకత్వం..ఒక్కసారిగా ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తుండటంతో జగన్‌రెడ్డికి దిక్కుతోచటం లేదు.

కూటమి తరపున ప్రచారానికి వచ్చిన ఢిల్లీ పెద్దలు.. రాష్ట్రంలో పరిస్థితిని ప్రజలకు వివరించారు. ఇసుక అక్రమాలు మొదలుకొని.. కల్తీ మద్యం వరకు అనేక అంశాలలో జగన్ వైఫల్యాలను బిజెపి అగ్ర నాయకత్వం బయటపెట్టింది. పోలవరాన్ని ఆపేసి, మూడు రాజధానులతో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేశారంటూ బీజేపీ పెద్దలు ఘాటు విమర్శలు చేశారు. ఊహించని పరిణామాలతో వైసీపీ క్యాడర్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. జరుగుతున్న పరిణామాలతో వైసీపీ అభ్యర్థులకు ఓటమి భయం పట్టుకుంది. ఓటమి తప్పదని డీలా పడ్డ వైసిపి అభ్యర్థులకు గెలుపు పై నమ్మకం కలిగించేందుకు సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు. సీఎం ఎంత చెప్పినా వైసీపీ అభ్యర్థుల్లో ఓటమి భయం మాత్రం తగ్గటం లేదు. మనమే గెలుస్తామంటూ జగన్ చెబుతున్న మాటలను వైసీపీ అభ్యర్థులు విశ్వసించటం లేదు. పోలింగ్‌కు ముందే క్యాడరు, లీడర్లు చేతులెత్తేస్తున్నారని వైసీపీ అధినాయకత్వం ఆందోళనకు గురవుతోంది.

# తమిళనాడులోని విద్యాసంస్థలు, అమరావతి విట్ పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలి

### - సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య వినతి

- విద్యార్థులు మే 13న ఓటు వేసి 14న పరీక్షలకు హాజరుకావడం కష్టం
- ఈవీఎంలో వాడే మోడల్ బ్యాలెట్‌లు ఇచ్చి చిలకలూరిపేటలో అధికారి తప్పిదం
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలి
- ఎన్నికలు శాంతియుతంగా జరుగుతాయని ప్రజలకు కొత్త డీజీపీ భరోసా కల్పించాలి



అమరావతి(చైతన్యరథం): మే 14న తమిళనాడులోని కొన్ని విద్యా సంస్థలు, అమరావతిలోని విట్ యూనివర్సిటీలో పరీక్షలు ఉన్నాయని, అక్కడ చదువుతున్న తెలుగు విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పరీక్షలను రీషెడ్యూల్ చేసేలా ఆదేశాలివ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ) ముకేష్ కుమార్ మీనాను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య కోరారు. పోస్టల్ బ్యాలెట్‌లో బ్యాలెట్ పేపర్లకు బదులు ఈవీఎంల్లో ఉపయోగించే నమూనా బ్యాలెట్ పత్రాలు ఇచ్చిన తహశీల్దారు తప్పిదానికి ఓటర్లు బలవ్వకుండా చర్యలు తీసుకోవాలని, ఆ ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలని సీఈవోను వర్ల కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ...

**పరీక్షలు రీ-షెడ్యూల్ చేయాలి**

మన రాష్ట్రానికి చెందిన సుమారు 30 వేల మంది విద్యార్థులు తమిళనాడులో చదువుకుంటున్నారు. వారు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉత్సుకతతో ఉన్నారు. కానీ వారికి మే 14న తమిళనాడులో పరీక్షలున్నాయి. మే 13న ఇక్కడ ఓటు వేసి మరలా హడావుడిగా తమిళనాడుకు వెళ్ళి పరీక్షలు రాయాలంటే ఇబ్బందులుంటాయి. పరీక్ష తేదీలను రీషెడ్యూల్ చేసేలా ఆదేశాలివ్వాలని ఈసీని కోరాం. తమిళనాడు సీఈఓతో మాట్లాడి తప్పకుండా పరీక్షా తేదీలను మార్చే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీలో చదువుకోవడానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాలు నుండి విద్యార్థులు వచ్చారు. మే 12,14 తేదీల్లో పరీక్షల షెడ్యూలిచ్చారు. మే 12న పరీక్ష రాసి ఊళ్లకు వెళ్లి 13న ఓటు వేసి మరలా వెంటనే మే 14న పరీక్షకు హాజరుకావలంటే కష్టమవుతుంది. విశాఖ, తిరుపతి, హైదరాబాద్, వంటి దూర ప్రదేశాలకు వెళ్ళే ఓటర్లున్నారు. అందుకే ఈ పరీక్షల షెడ్యూల్‌ను కూడా మార్చాలని ఈసీని కోరామని తెలిపారు.

**ప్రతీ ఓటు విలువైనదే...**

చిలకలూరిపేటలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు బ్యాలెట్ పేపర్లు ఇవ్వాల్సిఉండగా, సంబంధిత తాహసీల్దార్ ఏకంగా ఈవీఎంల్లో వాడే మోడల్ బ్యాలెట్ పేపర్లు ఇచ్చారు. ప్రతీ ఓటు విలువైనదే కాబట్టి.. ఎన్నికల అధికారి చేసిన తప్పుకు అక్కడ 1219 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్ళాం. కొందరు ఆర్వోలు, కలెక్టర్లు, తహశీల్దార్లు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని వర్ల అగ్రహం వ్యక్తం చేశారు.

**నూతన డీజీపీ ప్రజలకు భరోసా కల్పించాలి**

రెండున్నరేళ్లు ఇన్‌ఛార్జ్ డీజీపీగా ఉండి ఒక్క రోజు కూడా ప్రతిపక్షాలకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా వెళ్ళిపోయిన గొప్ప అధికారి రాజేంద్రనాథ్ రెడ్డి. ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుగుతాయని, ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించాలని నూతన డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకి వర్ల విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అశాంతిని సృష్టించవద్దని సీఎం జగన్ మోహన్ రెడ్డిని వర్ల కోరారు. సీఎం స్థానంలో ఉండి ప్రజలను రెచ్చగొట్టాలని చూడడం సరైనది కాదు. పెద్ద మనిషిగా, గౌరవంగా వ్యవహరించాలి తప్ప.. గులకరాయితో చంపాలని చూశారు, చీకట్లో కన్ను కొట్టారు వంటి ఆరోపణలు మానుకుని హుందాగా వ్యవహరించాలని జగన్‌రెడ్డికి వర్ల హితవు పలికారు.

ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు శాసనమండలి మాజీ సభ్యుడు ఏఎస్ రామకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెదెపా బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్, తెదెపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్యులకు జగన్ చేసిందేమీ లేదు

- ఐదేళ్ల పాలన మొత్తం వేధింపులు, అణిచివేతలే
- తప్పుడు హామీలు, అబద్ధపు మాటలతో మోసం చేశారు
- టీడీపీతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యం
- కూటమి మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు పెద్దపీట
- స్పష్టం చేసిన టీడీపీ వాణిజ్య విభాగం నేత డూండి రాకేష్

అమరావతి(చైతన్యరథం):గత ఐదేళ్లలో ఆర్యవైశ్యులను అణగదొక్కడం, ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా జగన్ రెడ్డి పాలన సాగిందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ విమర్శించారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల ఉనికి లేకుండా చేసేలా జగన్ రెడ్డి వైఖరి ఉందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నుంచే ఆర్యవైశ్యులను ఇబ్బంది పెట్టారన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం వైసీపీ మేనిఫెస్టోలో ఎలాంటి ప్రతిపాదనలూ పెట్టలేదన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ వైసీపీ మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులను విస్మరించి, టీడీపీ మేనిఫెస్టోను ఎగతాళి చేస్తూ మాట్లడటం సిగ్గుచేటన్నారు.

**చంద్రబాబు హయాంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి**

2019లో జగన్ రెడ్డి మేనిఫెస్టోలో బూటకపు హామీలతో ప్రజలను మోసం చేశారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పటు చేస్తాం. ఆర్యవైశ్యుల సత్రాలు నడిపే హక్కు వారికే ఇస్తాం అని రెండు వాక్యాలతో మేనిఫెస్టో ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు 2024 మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల కోసం కనీసం హామీ కూడా లేదు. అసలు మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల పేరు రాయడానికే ఇష్టపడని జగన్.. వాళ్ల సంక్షేమం కోసం నిధులు ఇచ్చానని అబద్ధాలు చెప్తే ఎవరూ నమ్మరు. చంద్రబాబు 2018లో ఆర్యవైశ్యులకు మొదటిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. చంద్రబాబు ఎప్పుడో అమలు చేసిన హామీని జగన్ రెడ్డి 2019 మేనిఫెస్టోలో పెట్టి, దానిని పూర్తి చేసినట్లు 2024 మేనిఫెస్టోలో అబద్ధాలు చెప్పారు. వైసీపీ హయాంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌కి డైరెక్టర్లు లేరు, విధి విధానాలు లేవు. బోర్డు మీటింగులు జరగలేదు, కార్పొరేషన్‌కి కనీసం కుర్చీ కూడా లేదు. జగన్ రెడ్డి మాత్రం నేను అభివృద్ధి చేశాను.. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగుతుందంటూ మేనిఫెస్టోలో అబద్ధాలు చెబుతున్నాడని రాకేష్ దుయ్యబట్టారు.

**కిరాతంగా చంపారు**

గత ఐదేళ్లలో 12 మంది ఆర్యవైశ్యులను నడిరోడ్డుపైన కత్తిపోట్లతో చంపారు. 100కు పైగా ఆర్యవైశ్యులపై దాడులు జరిగాయి. ఇదేనా ఆర్యవైశ్యులకు చేసే అభివృద్ధి. ఇప్పటి వరకు అనేక మంది ఆర్యవైశ్యులపైన అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేసి 'జే ట్యాక్స్' వసూలు చేశారు. ఆర్యవైశ్యులంటే జగన్ రెడ్డికి కక్ష ఎందుకో చెప్పాలని రాకేష్ అన్నారు.

**టీడీపీ ప్రభుత్వంలోనే అభివృధి**

టీడీపీ ప్రభుత్వంలో మాత్రమే ఆర్యవైశ్యుల అభివృద్ధి జరిగింది. జగన్మోహన్ రెడ్డి నిధులు కేటాయించానని చెప్పుకుంటున్న రూ.30 కోట్లు కూడా టీడీపీ హయాంలో జరిగిన సంక్షేమమే. అందుకు జీవోలతో సహా ఆధారాలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలుగా ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు డైరెక్టర్లను ఏర్పాటు చేయలేని చేతగాని ముఖ్యమంత్రి, కార్పొరేషన్ ఛైర్‌పర్సన్,



ఆర్యవైశ్య నాయకులకు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని రాకేష్ మండిపడ్డారు.

**అబద్ధాలతో మోసాలు**

వైసీపీ నాయకులు తాజాగా ఆర్యవైశ్య కార్పొరేషన్ మీద అబద్ధాలతో కూడిన ఒక కరపత్రం విడుదల చేశారు. కార్పొరేషన్ కింద రూ.1850 కోట్లు వ్యయం చేశామని తప్పుడు రాతలు రాశారు. వైసీపీ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు కనీసం రూ.18 కూడా ఇప్పటి వరకు ఖర్చు చేయలేదు. అందరితో పాటు ఇచ్చే పథకాలు కాకుండా ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా ఇచ్చినవి ఏమీ లేవు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక పథకాలు ఏం పెట్టారో, ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో బహిరంగ చర్చకు సిద్ధం. ఒక ఆర్యవైశ్య నాయకుడు చనిపోతే కనీసం దండ కూడా వేసి సంతాప తీర్మానం పెట్టలేని దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ఆర్యవైశ్యుల సంక్షేమం గురించి మాట్లాడటం దుర్మార్గం. గత ఐదేళ్లుగా ఆర్యవైశ్యులకు చేసిన ద్రోహం, అక్రమంగా భూములు లాక్కున్న విధానం, చేసిన నష్టాలన్నీ ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకున్నారు. మళ్లీ అలాంటి సైకో పాలన రాకుడదని ప్రతి ఒక్కరు కంకణం కట్టుకున్నారు. జగన్ ఆటలు ముగిసే రోజు దగ్గర్లోనే ఉందని రాకేష్ హెచ్చరించారు.

**టీడీపీ హయాంలో ఆర్యవైశ్యులకు పదవులు**

చంద్రబాబు అర్యవైశ్యుల పక్షపాతి. రాజకీయంగా ఆర్థికంగా, వెనకబడిన వారికి రూ.2 లక్షలు నుండి రూ.3 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుది. స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకునే వెసులుబాటు కల్పించిన వ్యక్తి చంద్రబాబు. టీడీపీ హయాంలో 5 సంవత్సరాలలో అర్యవైశ్యులకు మంత్రి, కార్పొరేషన్ ఛైర్మన్లు, మున్సిపల్ ఛైర్మన్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, రాష్ట్ర కార్యదర్శి వంటి ఉన్నత పదవులు ఇచ్చి గొప్ప స్థానాల్లో నిలబెట్టారని రాకేష్ తెలిపారు.

**టీడీపీ మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు హామీలు**

టీడీపీ తాజా మేనిఫెస్టోలో అర్యవైశ్యులకు పెద్ద పీట వేశారు. అర్యవైశ్యుల కార్పొరేషన్‌కు తగుమేరకు నిధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక స్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకునే సౌకర్యం కల్పిస్తామని ఆర్యవైశ్యులకు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యుల కుల దైవం కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. జగన్ రెడ్డి హయాంలో ఆర్యవైశ్యులకు భద్రతలేకుండా పోయింది. ఎన్నో దాడులు చేశారు, బలవంతంగా ఆస్తుల దోపిడీ చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఆర్యవైశ్యులందరూ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని రాకేష్ స్పష్టం చేశారు.

# ప్రజల ఆస్తి పత్రాలతో ప్రభుత్వం చెలగాటం

- క్రిటికల్ రివర్ సంస్థ చేతిలో పెడితే భద్రత ఉంటుందా?
- సామర్థ్యం లేని సంస్థకు సందేహాస్పదంగా జగన్ ప్రభుత్వ తీరు
- కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్ఐసీని ఎందుకు కాదన్నారు
- లాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో రూ.100 కోట్ల పైన కాంట్రాక్టును క్రిటికల్ రివర్‌కు కట్టబెట్టారు
- ఈ చట్టంపై మా ప్రశ్నలకు బదులేది ?
- నిలదీసిన టీడీపీ నేత విజయ్ కుమార్

మంగళగిరి(చైతన్యరథం): లాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో రూ.100 కోట్లకు పైగా కాంట్రాక్టును సొంత మనుషులకు చెందిన క్రిటికల్ రివర్ కంపెనీకి జగన్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా కట్టబెట్టిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. రివర్స్ టెండరింగ్ ఆధారంగా తమకు లాండ్ టైటిలింగ్ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ వచ్చిందని సోమవారం తెలుగు దిన పత్రికల్లో క్రిటికల్ రివర్ సంస్థ ఇచ్చిన బహిరంగ ప్రకటనలో పేర్కొనడంతో రూ.100కోట్లకు పైగా కాంట్రాక్టును ఈ సంస్థకు కట్టబెట్టినట్లు తేటతెల్లమ యిందన్నారు. రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్ట్‌లకే జగన్ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ నిర్వహిస్తుందనే విషయం తెలిసిందేనన్నారు. తగిన సామర్థ్యం లేని, అతి చిన్న కంపెనీకి రాష్ట్రంలో నిత్యం జరిగే వేలాది అస్తుల క్రయ, విక్రయాలకు సంబంధించిన పత్రాలను డిజిటలైజ్ చేసి, భద్రపరిచే కాంట్రాక్ట్ ఇవ్వటం అనుమా నాలకు తావిస్తోందన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ కార్డ్ 2.0 కింద ఆరు నెలల క్రితమే రూ.34 కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న క్రిటికల్ రివర్ సంస్థకు లాండ్ టైటిలింగ్ చట్టం కోసం ఇంకొక నూరు కోట్లకు పైగా ప్రాజెక్టు ఇచ్చినట్లు స్పష్టమౌతోందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై ప్రజల్లో ఎన్నో భయాందో ళనలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పౌరుల ఆస్తి పత్రాల భద్రతపై వస్తున్న పలు అనుమానాలకు వివరణ ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

### ఎన్ఐసీకి కాంట్రాక్టు ఎందుకు ఇవ్వలేదు?

ఆస్తుల క్రయ, విక్రయాల తర్వాత ప్రజల భూమి పత్రాలను డిజిటలైజ్ చేసి భద్రపరిచే కాంట్రాక్టును కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ (ఎన్ఐసీ)ను కాదని క్రిటికల్ రివర్ అనే ఒక అన్‌లిస్టెడ్ ప్రైవేటు సంస్థకు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిం దని రెండురోజుల క్రితం మేమడిగిన ప్రశ్నకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి జవాబు లేదు. రాష్ట్ర ప్రభు త్వం ముందుగా ఎన్ఐసీని సంప్రదించి చంద్రబాబు 1996లో తీసుకొచ్చిన కార్డ్ (సీఏఆర్‌డీ) సిస్టం కంటే కార్డ్ 2.0 కింద మరింత అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ కావాలని అడిగిందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అమరా వతిలో తమ ఉద్యోగులను కొంతమందిని ఎన్ఐసీ నియమించింది. వారి జీతభత్యాల కోసం రూ.30 నుంచి 40 లక్షల మొత్తాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఆ తర్వాత ఏమైయిందో గానీ, ఉచితంగా చేసే ఎన్ఐసీని కాదని, అడ్వాన్స్ సాఫ్ట్వేర్ కోసం ఒక ప్రకటన ఇచ్చి సంస్థలని ఆహ్వానించింది. ఏయే సంస్థ లు వచ్చాయో తెలీదు. ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3లను నిర్ధారించడానికి, ఆయా సంస్థల పనితీరును మదింపు వేయటానికి ఏ రకమైన పద్ధతులు అవలంబించారో తెలియదు. చివరికి ఉచితంగా సాఫ్ట్‌వేర్ ఇస్తామని చెప్పి న భారత ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీ ని కాదని, ఈ క్రిటిక ల్ రివర్ సంస్థని ఎంచుకొన్నారని విజయ్ కుమార్ తెలి పారు. భూముల పత్రాలు డిజిటలైజ్ చేసి భద్రపరిచే కాంట్రాక్టు తమకే ఇచ్చారని క్రిటికల్ రివర్ అనే సంస్థ బహిరంగ ప్రకటన చేసే వరకు ప్రభుత్వం ఆ విషయా న్ని ఎందుకు దాచిపెట్టింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం రాని నేపథ్యంలో తెలుగుదేశం పార్టీనే ఈ క్రిటికల్ రివర్ సంస్థ గురించి ఆన్‌లైన్ లో శోధించి సమాచారం సేకరించింది. క్రిటికల్ రివర్ సంస్థ స్థాయి ఏమిటి, ఎవరు స్థాపించారు, ఎక్కెడెక్కడ బ్రాంచ్‌లు వున్నాయి, దీని ఆర్థిక స్థితిగతులు ఏమిటి, తదితర అంశాలపై బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజలకు వివరాలు తెలియజేయడం మా కర్తవ్యంగా భావించామని విజయ్ కుమార్ చెప్పారు.

### అంత సామర్థ్యం ఉందా?

క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ ప్రై.లి అనేది ఒక అన్‌లిస్టెడ్ ప్రైవేటు కంపెనీ. ఈ కంపెనీకి అమెరికాతో పాటుగా కోస్టారీకా, ఫిలిప్పైన్స్, దుబాయి, హైదరాబాదులో బ్రాంచ్‌లు ఉన్నాయి. హైదరాబాదులో ఇనుకొండ ప్రభాకర రెడ్డి, ఇనయతుల్లా అనే ఇద్దరు వ్యక్తులు డైరెక్టర్లుగా ఈ సంస్థను నడుపుతున్నారు. కార్డు 2.0 కింద రూ.34 కోట్లు, లాండ్ టైటిలింగ్ చట్టం సాఫ్ట్‌వేర్ కోసం మరో నూరు కోట్ల రూపా యలకు పైగా కాంట్రాక్టును కట్టబెట్టిన ఈ క్రిటికల్ రివర్ సంస్థ వార్షిక టర్నోవర్ రూ.49 కోట్లు మాత్రమే. ఈ సంస్థ ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్ రూ.10 లక్షలు, పెయిడ్అప్ క్యాపిటల్ లక్ష రూపాయలు మాత్రమే ఉండటం ఆశ్చర్యకరం. ఈ సంస్థ ఆడిట్‌ను సైతం ఒక మామూలు ఆడిటర్ చేతే చేయిస్తున్నారు. చివరి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్, తాజా బ్యాలెన్స్ షీటు, లాభ, నష్టాల నివేదికలను 2022, మార్చి వరకే స్టాక్‌ఎక్స్చేంజ్‌కు సమర్పించారు. చివరి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఆధారంగా 2022 నాటికి క్రిటికల్ రివర్స్ టెక్నాలజీస్ సంస్థకు పన్ను చెల్లింపులకు ముందు ఆదాయం రూ.8.85 కోట్లు, పన్నుల తర్వాత లాభం రూ.5.77 కోట్లుగా వుంది. రూ.10.47 కోట్ల నెట్‌వర్త్ ఉన్న చిన్న కంపెనీ ఇది. మొత్తం మీద 2022, మార్చి 31 నాటికి మొత్తం ఆస్తులు రూ.14 కోట్లు. ఇది ఒక చిన్న స్టార్టప్ కంపెనీ. వైసీపీ ముఖ్యులకు బాగా దగ్గరి సంబంధాలు వున్న కంపెనీ. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు పాటూరు శేషిరెడ్డి ద్వారా కాంట్రాక్టు దక్కించుకున్న ఈ క్రిటికల్ రివర్ సంస్థ చేతికి రాష్ట్రంలోని పౌరుల ఆస్తి పత్రాలన్నీ డిజిటలైజ్ చేసి, అప్పగిస్తున్నారంటేనే భయం వేస్తోంది. మన ఆస్తులు ఏమైపోతాయి అని వణుకు పడుతోందని విజయ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రతిరోజు జరిగే కొన్ని వేల క్రయ విక్రయ లావాదేవీలను రికార్డు చేయడం, డిజిటలైజ్ చెయ్యడం, తగిన సైబర్ సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌తో భద్రత కలిపించడం మామూలు విషయం కాదు. అందుకు కచ్చితంగా ఈ సంస్థ స్థాయి చాలదు. మన దేశంలో ఈ క్రిటికల్ రివర్ కంపెనీ బ్రాంచ్‌కి వున్న మౌలిక సౌకర్యాల పరంగా చూస్తే ఇది అతి చిన్న కంపెనీ. విదేశాల్లో ఉన్న బ్రాంచ్‌ల్లో ఎలాంటి సౌకర్యాలు వున్నాయో తెలియదు. ఇంత పెద్ద పనిని ఒక ప్రైవేటు సంస్థకు ఇవ్వాలి అనుకొన్నప్పుడు, పైపెచ్చు అది ప్రజల ఆస్తుల భద్రతకు సంబంధించిన విషయం అయినప్పుడు ప్రజలకు తెలిసేలా బహి రంగ ప్రకటన ఎందుకు ఇవ్వలేదు. ఇంత చిన్న సంస్థకు రాష్ట్ర ప్రజల ఆస్తుల పత్రాలను



డిజిటలైజ్ చేసి భద్రపరిచే కాంట్రాక్టు అప్పగించం వెనుక మర్మమేమిటో ప్రభుత్వం చెప్పాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు..

### అధికారంలోకి రాగానే రద్దు చేస్తాం

పోనీ ఇదేదో చాలా హడావుడిగా నడిపిన వ్యవహారం కాదు. ముఖ్యమంత్రి గత ఏడాది ఏప్రిల్ 22వ తేదీనే ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఈ -స్టాంపింగ్ సర్వీసులను స్వయంగా ప్రారంభించారు. మొత్తం సిద్ధం చేసి, గత ఏడాది అక్టోబర్ 31 తేదీన జీవో నెంబర్ 512తో చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటికే ఈ క్రిటికల్ రివర్ సంస్థకు పౌరుల ఆస్తుల క్రయ విక్రయాల తర్వాత డిజిటలైజేషన్, స్టోరేజీ, సెక్యూరిటీలకు సంభందించిన కాంట్రాక్ట్ ఇవ్వాలనే నిర్ణయం జరిగిపోయింది. వాలంటీర్ల మీద పర్యవేక్షణ అంటూ సంవత్సరానికి రూ.68 కోట్లు టెండర్లే లేకుండా 'రామ్ ఇన్ఫో' అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చి దాని ద్వారా ఐప్యాక్‌కు ఏ విధంగా నిధులు మళ్లించారో, ఇక్కడ కూడా అదే విధంగా క్రిటికల్ రివర్‌కి కాంట్రాక్ట్ ఇచ్చేసారు. ఏ విధంగా చూసినా ఇప్పటికి మూడు సార్లు కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపించిన ఈ చట్టం, పౌరుల ఆస్తుల భద్రతను ప్రమాదంలో పెడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేస్తాం. లాండ్ టైట్లింగ్ యాక్టుకు అనుబంధంగా ఇచ్చిన టెండర్లన్నీ కూడా ఆటోమేటిక్‌గా రద్దవుతాయని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# లక్ష ఉద్యోగాల కల్పనే ఎన్ఆర్ఐ టీడీపీ లక్ష్యం

- యువతలో చైతన్యం కల్పించేందుకే ఎన్‌రైజ్ ఏపీ క్యాంపెయిన్
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగిన సమర్థుడు చంద్రబాబు
- విశాఖలో పర్యటించిన ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధుల బృందం

విశాఖ (చైతన్యరథం): రానున్న ఐదేళ్లలో లక్ష మంది నిరుద్యోగు లకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం పనిచేస్తోందని ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ వేమూరు వ్యాఖ్యానించారు. ఐదేళ్ల వైసీపీ పాలన లో అన్ని విధాలా అధోగతిపాలైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాట పట్టించాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబును ముఖ్య మంత్రిని చేసుకోవాలం టూ, యువ ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చేందు కు తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం చేపట్టిన "ఎన్ రైజ్ ఏపీ క్యాంపెయిన్" కార్యక్రమం ఆదివారం విశాఖప ట్నంలో పర్యటించింది. ఈ సందర్భంగా స్థానిక యువతతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు వేమూరి రవికుమార్, గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు రావి రాధకృష్ణ మూర్తి తదితరులు మాట్లాడుతూ... ఐదేళ్ల వైసీపీ చీకటి పాలనలో రాష్ట్రం ఎంత వెనుకబడి పోయిందో.. రాష్ట్ర ప్రజలు ఏం కోల్పోయారో, యువత జీవితాలు బుగ్గిపాలు కావడానికి కారణం ఎవరో గ్రహించాలని కోరారు.



ప్రస్తు తం రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేదని, కేవలం దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగి స్తుందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ... వైసీపీ నేతలే గుండాగిరి చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని లేదని, ఇలాంటి దుర్భర మైన దుస్థితి ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. పోలవరం పూర్తికాలేదని, చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాకపోగా ఉన్న పరిశ్ర మలను




వైసీపీ గుండాలు తన్ని తరిమేశారని ధ్వజమె త్తారు. సంక్షేమం పేరుతో ఒకచేత్తో రూ.10 ఇచ్చి మరోచేత్తో రూ.1000 లాగేసు కుంటున్నారని, రాష్ట్రాంలో సంక్షేమాభివృద్ధి లేక ప్రజల జీవన పరిస్థితులు దారుణంగా మారిపో యాయని అన్నారు. చదువుకున్న యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసపోవా ల్సిన పరి స్థితులు దాపరించాయని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రా న్ని అగాధంలోకి నెట్టారని ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు దుయ్యబట్టారు. మాతృభూమిపై జరుగు తున్న అకృత్యాలు,ఆగడాలను అడ్డుకోవడంతో పాటు.. తమవంతు బాధ్యతగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే కృషి చేస్తున్నామని అన్నారు. దారి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలం టే అది చంద్రబాబుతోనే సాధ్యమని, అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు వారివారి అర్హతలను బట్టి సంబంధిత కోర్సుల్లో కోచింగ్ ఇవ్వడంతో పాటుగా... దేశ, విదేశాల్లో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఐటీ రంగలోనే కాకుండా, ఫార్మసీ, పర్యాటకం, వాణిజ్యంలో ఇలా అన్నిరంగాల్లో ప్రతిభను ప్రోత్సహించేలా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపారు. యూరప్, యూఎస్ఏ, యూకే, ఐరోపా, కెనడా, జపాన్, గల్ఫ్ వంటి దేశాల్లో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తాము ప్రత్యేకంగా ప్రణాళికలు చేపట్టామన్నారు. అమెరికాలో తెలుగువారికి వేలల్లో కంపెనీలు ఉన్నాయని, ఒక్కో కంపెనీలో ఇరవై ఉద్యోగాలు ఇచ్చినా లక్ష ఉద్యోగాలు కల్పించగలమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో చీకటిమయం అయిన రాష్ట్రాన్ని బాగు చేసుకునేందుకు ఓటు అనే ఆయుధాన్ని ప్రతిఒ క్కరూ ఉపయోగించుకునేలా చైతన్యం కల్పించ డమే ఎన్ రైజ్ ఏపీ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశ మ ని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాల ని ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ యువనాయకులు శ్రీభరద్వాజ్, గంటా రవి, ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు మురళీ నన్నపనేని, హేమంత్, డాక్టర్ గౌతమ్, విజయ గౌతమ్, మేదరమెట్ల మల్లిక్, శివరాం కూరపాటి, అమరనేని శశింద్ర చౌదరి, తుమ్మల శ్రీనివాస్ ప్రసాద్, లగడపాటి సుబ్బారావు, భరతచంద్ర, బలుసు కిషోర్, పాచా అనిల్ కుమార్, నవీన్, దొడ్డపనేని సాగర్, ఫణి యార్లగడ్డ, కొల్లా అశోక్, అరవింద్ వేమూరు (ఆస్ట్రేలియా) తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్..

# జగన్‌రెడ్డి తయారుచేసిన చట్టమే

### - ప్రజా వ్యతిరేకతతో కేంద్రంపై నెపం నెడుతున్నారని టీడీపీ నేత ఆనం మండిపాటు

- నీతి ఆయోగ్ మార్గదర్శకాలకు ముందే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారు
- బిల్లులో లోపాలున్నాయని కేంద్రం మూడుసార్లు తిప్పిపంపింది
- జగన్‌రెడ్డి భేష్ అనిపించుకునేందుకు ఈటీవీ విశ్వసనీయతను వాడుకునే యత్నం
- ఈటీవీ ప్రతిధ్వనిలో ప్రభుత్వ సలహాదారు సునీల్ కుమార్ ఇచ్చిన ఇంటర్వ్యూకి రామోజీరావు, చంద్రబాబుకు ఏమిటి సంబంధం?
- చట్టం బాగుందని కేశవ్ చెప్పాక మూడుసార్లు మార్చి, అతి ప్రమాదకర అంశాలు చేర్చారు



ఆమరావతి(చైతన్యరథం): కేంద్రం మార్గదర్శకాలు ఇవ్వకముందే రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రూపొందించిందని, దీనిపై ప్రజల్లో వ్యతిరేకత రావటంతో ఇప్పుడు ఇది కేంద్రం తీసుకొచ్చిన చట్టమంటూ అబద్ధాలు చెబుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి విమర్శించారు. ఈటీవీకి ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సునీల్ కుమార్ ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలను ఈటీవీ అభిప్రాయంగా అన్వయించుకుని, ఆ చట్టం అద్భుతమని ఈటీవీ చెప్పినట్లుగా అవినీతి పత్రిక సాక్షి తప్పుడు కథనం ప్రచురించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మూడుసార్లు తిప్పి పంపిన ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయంలో జగన్‌రెడ్డి భేష్ అనిపించుకోవడం కోసం ఈటీవీ, రామోజీరావు ఫోటోలు వేసుకొని వాడుకునే పరిస్థితికి సాక్షి, వైఎస్ భారతీరెడ్డి దిగజారారన్నారు. పయ్యావుల కేశవ్ ఈ చట్టం ఉద్దేశాలు మంచివేనని అసెంబ్లీలో చెప్పిన తరువాత అందులో మార్పులు చేసి, అత్యంత ప్రమాదకరమైన అంశాలను చేర్చారన్నారు. ఈ విషయాన్ని దాచిపెట్టి ఎప్పుడో కేశవ్ మెచ్చుకున్నారంటూ ఇప్పుడు తప్పుడు కథనాలు సాక్షిలో ప్రచురిస్తున్నారన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనం మాట్లాడుతూ ఈటీవీకి ప్రజల్లో విశ్వసనీయత ఉందనే విషయాన్ని ఈ విధంగా అయినా జగన్, భారతీరెడ్డి అంగీకరించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం అద్భుతమంటూ ఈటీవీ చెప్పినట్లుగా సాక్షి పత్రికలో ప్రచురించారు. ఈటీవీ ప్రతిధ్వని కార్యక్రమంలో తెలంగాణ అడ్వకేట్ సునీల్ కుమార్‌తో ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై ఇంటర్వ్యూ తీసుకున్నారు. తెలంగాణ ధరణి పోర్టల్ వ్యవహారంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు ఆ సునీల్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడు. ఆ ఇంటర్వ్యూలో సునీల్‌కుమార్ చెప్పిన విషయాలను ఈటీవీకి అంటగట్టారు. సాక్షిలో చాలా నిజాయితీగా, నిబద్ధతతో నిజాలను తెలియజేస్తామని వైఎస్ భారతీ రెడ్డి కథలు చెబుతున్నారు. అంత నిజాయితీ గల పత్రిక అయితే సునీల్ కుమార్ ఏపీ ప్రభుత్వ సలహాదారుడని సాక్షి పత్రికలో చెప్పాలికదా. ఈటీవీ ప్రతిధ్వనిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై వచ్చిన స్టోరీ వెబ్‌లింక్ పని చేయడం లేదు, ఈటీవీ భయపడిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. లింక్ బాగానే ఓపెన్ అవుతోంది. ఇప్పటికైనా ప్రతిధ్వనిలో వచ్చిన ఇంటర్వ్యూను చూడండి. ఒకవేళ లింక్ ఓపెన్ కావడం లేదని సాకులు చెప్తే నేను మీకు లింక్ పంపిస్తా .. ఒకసారి చూసి నిజాలు తెలుసుకోండని ఆనం హితవు పలికారు.

**అన్నింటికీ చంద్రబాబే..**

ఒకరు ఇచ్చిన ఇంటర్వ్యూకి, ఆ ఛానల్ అభిప్రాయానికి తేడా తేడా కూడా సాక్షి పత్రికకు తెలియడం లేదు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ఉన్న అనుమానాలు సరికాదని, ఆ చట్టం చాలా మంచిదని సునీల్ కుమార్ ఆ ఇంటర్వ్యూలో చెప్పుకున్నారు. ఆయన అభిప్రాయాన్ని ఈటీవీకి అన్వయించి సాక్షి పత్రికలో తప్పుడు కథనం ప్రచురించారు. ఈటీవీ ఇంటర్వ్యూని వక్రీకరించినందుకు ఈటీవీ యాజమాన్యానికి, రామోజీరావుకు ప్రజలను మోసం చేస్తున్న సాక్షి పత్రిక క్షమాపణలు చెప్పాలి. తమ పత్రికలో అన్నీ నిజాలే ఉంటాయని చెప్పుకుంటున్న వైఎస్ భారతీ రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. ప్రభుత్వంపై ఒళ్లు మండి జగన్ రెడ్డిపై ఎవరో రాయి వేస్తే సాక్షి పత్రికకి చంద్రబాబు హంతకుడుగా కనిపిస్తాడు. సొంత బాబాయిని జగన్ రెడ్డి చంపేస్తే చంద్రబాబే హంతకుడు. జగన్‌రెడ్డి ఇంట్లో అన్నాచెల్లెళ్లు, వదినమ్మలు కొట్టుకుంటే చంద్రబాబే చేయించాడు. అంతా చంద్రబాబు.. చంద్రబాబే. జగన్ రెడ్డి, భారతీరెడ్డి మాట్లాడుకునేటప్పుడు కూడా అంతా చంద్రబాబు గురించేనేమో అని ఆనం ఎద్దేవా చేశారు.

**అది జగన్ తెచ్చిన చట్టమే**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను బీజేపీ, ప్రధాని మోదీ తీసుకువచ్చిందని సిగ్గుగా చెప్పుకుంటున్నారు. కానీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రూపొందించింది ఎవరు? దాని రూల్స్ రాసిందెవరు? 2019 నవంబర్‌లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఏ విధంగా చేస్తే బాగుంటుంది, ఎలా రూపొందించవచ్చని నీతి అయోగ్ మార్గదర్శకాలివ్వటానికి ముందే.. ఆ సంవత్సరం జులైలోనే ఏపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లును సిద్ధం చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టింది నిజం కాదా? ఈ బిల్లును కేంద్రానికి పంపిస్తే మూడు సార్లు తిప్పి పంపించింది. వెనక్కి ఎందుకు వచ్చిందని కారణాలు ఇంతవరకు బయటకి చెప్పలేదు. కనీసం సాక్షి పత్రికలో అయినా మూడు సార్లు బిల్లు ఎందుకు వెనక్కి వచ్చిందనే కారణాలు చెప్పాలి. ఆ బిల్లులో విపరీతమైన తప్పులు ఉన్నాయి, రైతులు, భూయజమానులు, ప్రజలందరికీ ఆ బిల్లు వ్యతిరేకంగా ఉంది, ప్రజలందరూ ఇబ్బందులు పడతారనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లును కేంద్రం మూడు సార్లు వెనక్కి పంపించింది. ఒక బిల్లును మూడు సార్లు వెనక్కి పంపాక, నాలుగోసారి కూడా వెనక్కి పంపించడానికి రాజ్యాంగం ఒప్పుకోదు. నాలుగో సారి కచ్చితంగా ఆ బిల్లును ఆమోదించాల్సిందే. అందుకే కేంద్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లును ఆమోదించిందని ఆనం చెప్పారు.

**ఆ తరువాత మూడుసార్లు మార్చారు**

ల్యాండ్ టైటిలింగ్ బిల్లు ఆశయాలు గొప్పవని పయ్యావుల కేశవ్ అన్నారు. అందులో తప్పేముంది. కానీ ఆ ఆశయాలను నాశనం చేసింది వైసీపీనే. 2019 జులైలో చర్చ సందర్భంగా బిల్లు ఆశయాలు బాగున్నాయని టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. ఆ తరువాత బిల్లులో మూడు సార్లు మార్పులు చేశారు. భూములు కాజేసే ప్రమాదకరమైన అంశాలు పొందుపర్చారు. ఇప్పుడేమో పయ్యావుల కేశవ్ చెప్పాడని ప్రజలను మభ్య పెట్టాలని చేస్తున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయాలంటే అందులో సవరణలు చేసి అమలు చేయండి. అందులో చాలా లోపాలున్నాయి, మార్పులు చేయాలంటూ ఏ రాష్ట్రం కూడా దాని జోలికి పోలేదు. ఈ బిల్లును ప్రవేశపెట్టే ముందు ప్రతిపక్ష నేతలు, మేధావులు, రైతులతో సమీక్ష చేసి సలహాలేమైనా తీసుకున్నారా..? 25 ఏళ్లు ఏపీ ప్రభుత్వంలో పని చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ తాజాగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బాధితుడిని నేనేనని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేసి, ప్రజల భూములు కాజేయాలనేది వైసీపీ ప్రభుత్వ యత్నం. దీనిని ప్రజలు గమనించాలి. ఆ చట్టం అమల్లోకి వస్తే ఇడుపులపాయలో జగన్ రెడ్డికి చెందిన భూమి నాదని నేను అమ్ముకోవచ్చు. ఈ భూమి నాదని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా నేను ఫిర్యాదు చేసానని జగన్ రెడ్డికి తెలియకపోతే రెండేళ్ల తర్వాత ఆ భూములను నావైపోతాయి. ఇంత దుర్మార్గమైన చట్టం ఇది. అందుకే ప్రజలను అప్రమత్తపరుస్తున్నామని ఆనం చెప్పారు.

# ఎన్ఆర్ఐ మహిళల సమరశంఖం

### - మాతృభూమి రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది
### - స్వస్థలాలకు వెళ్లి ఓటేసి అరాచక పాలనను తరమికొడదాం
### - వాషింగ్టన్ డీసీలో ఎన్ఆర్ఐ మహిళల ఆధ్వర్యంలో సమావేశం



వాషింగ్టన్ డీసీ : వైసీపీ అరాచకాల ను ఎదుర్కొనేందుకు మేము సైతం అంటూ ఎన్ఆర్ఐ మహిళలు సమరశంఖం పూరించారు. అమెరికాలోని వాషింగ్టన్ డీసీ వర్జీనియాలో ఎన్ఆర్ఐ మహిళల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిసుధ పాలడుగు మాట్లాడుతూ.. స్వస్థలాలకు వెళ్లగలిగిన వారు వెళ్లి ఏదో ఒక రూపంలో సహాయపడటం, లేదా కనీసం ఇక్కడి నుంచైనా టీడీపీ విజయానికి సహకారం అందించాలన్నారు. మంజుష గోరంట్ల మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అనిత మన్నవ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. అన్ని వర్గాలపై దాడులు జరుగుతున్నాయి. వ్యవస్థలను నాశ నం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మనవంతు కర్తవ్యం నిర్వహించాలన్నారు. సింధూ పూసల మాట్లాడుతూ.. అమెరికాలో ఉంటున్న మాకు రాష్ట్రంలో జరు గుతున్న పరిణామాల పట్ల చాలా ఆందోళనగా ఉంది. అందుకు మేము సైతం మా వంతుగా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నాం. శాంతి పారుపల్లి మాట్లాడుతూ... యువత భవిష్యత్ బాగుండా లంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి. విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతిజ్ఞ కృషిచేయాలన్నారు. నీలిమా మందవ మాట్లాడు తూ... మా ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్రానికి రావడంతో పాటు.. స్నేహితులు, బంధువుల ను కూడా చైతన్యపరుస్తాం. ఈ కార్యక్రమంలో సరిత పోసాని, రజని పాలడుగు, ప్రణీత కంతు, విద్య కుక్కపల్లి, కృష్ణవేణి కూరపాటి, శ్రీవిద్య సోమ, పద్మ యడ్లపల్లి, కార్తెల్ చలసాని, ప్రసన్న కొల్ల, సౌజన్య కొడాలి, శ్రీదేవి, లక్ష్మి గుంటు, సుధ ధూళిపాళ్ల, రాజీ మదమంచి తదితరులు పాల్గొన్నారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### న.మో. నమో!

[illegible]

## విజ్ఞతతో విపత్తు నివారణ

# ఆలోచించి ఓటేయండి!

కొందరు కులాలకు, మతాలకు ప్రాధాన్యమిస్తున్నారు. మన రాజ్యాంగం అన్ని కులాలకు, మతాలకు సమాన గౌరవమిస్తుంది. కులం కూడు పెట్టదు. మతం మనుగడ కల్పించదు. సంకుచిత భావాల నుండి ప్రజలు బయటపడాలి. సెంటిమెంట్లకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. ... ఓటు హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా. ... ఓటును గంట కోసం ... తప్పు చేస్తున్నట్లే..!!

మనం కలవరపడి వెనుతిరిగితే కాలం ఎగబడి మీద పడుతుంది. అదే ఎదురు తిరిగి నిలబడితే కాలం భయపడుతుంది. కనురెప్పలు మూత పడితే కాలం జోకొడుతుంది. అదే కంటిమెట్టి తిరగబడితే కాలం జేజేలు పలుకుతుందని ఒక కవి చెప్పిన సూక్తి.

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. మంచి పాలకులు ఎన్నుకునే స్వేచ్ఛ ప్రజలకే ఉంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు ప్రస్తుత ఎన్నికలు అత్యంత కీలకం. [illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

నాయకుని సమర్థతను గుర్తించకుండా ఓటు వెయ్యడంవల్ల ప్రజా జీవితాలు, రాష్ట్రాభివృద్ధి తిరోగమనం పడుతుంది. రాష్ట్రాభివృద్ధి, ప్రజాశ్రేయస్సును విస్మరించి, సమర్థతలేని స్వప్రయోజన పాలనలో ఏం కోల్పోయామో, ఏం జరిగిందో జగన్ పాలనను చూసిన తరువాత.. తాము చేసిన తప్పేంటో ప్రజలకు తెలిసుండాలి. అందుకే -ఉత్తములను చట్ట సభలకు ఎన్నుకోవాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే దూరదృష్టి, సమర్థత, అంకితభావం, ప్రజలపట్ల బాధ్యతవున్న సమర్థ నాయకుడిని ఎన్నుకోవాలి. స్వార్థ రాజకీయ నాయకులను ఇంటికి పంపాలి. ప్రభుత్వ ఆదాయాన్ని కొంతమంది దోచేసి చేస్తే మాకేమిటి నష్టం? అని ప్రజలు భావించడం వలనే అవినీతి పరులు మరింత రెచ్చిపోతున్నారు. రాజకీయ అవినీతి బాబాసురుల దాటికి జాతి వనరులు పప్పు బెల్లాలు అవుతున్నాయి.

## మాటకు మాట



**14 ఏళ్లలో చంద్రబాబు ఒక్క మంచి పనినైనా చేశారా: సీఎం జగన్మోహన్ రెడ్డి**



[illegible]

# నెల్లూరును అభివృద్ధి చేసింది నారాయణే.. చేసేది కూడా నారాయణే

### - పొంగూరు రమాదేవి

నెల్లూరు చైతన్యరథం: ప్రజాసేవకై నెల్లూరు నగరాన్ని భాగ్యనగరంగా తీర్చిదిద్దేందుకు, సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, పొంగూరు నారాయణను మీ ఇంటి బిడ్డల ఆశీర్వదించాలని నగరంలోని 51వ డివిజన్ కపాడిపాలెం, కన్యకల హాస్పిటల్, 6వ డివిజన్ పప్పుల వీధి పార్క్ సెంటర్, పలు ప్రాంతాలలో సోమవారం మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, నారాయణ సోదరి వల్లి, ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నారాయణ, విపిఆర్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి విలేకర్లతో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను చేర్చడం జరిగిందన్నారు. గతంలో నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో క్రిస్టియన్‌ల కొరకు 5 ఎకరాల స్మశాన వాటిక, పేద ప్రజల కోసం రెండు కమ్యూనిటీ హాళ్లు, 5 మేజర్ కాలువలు, కల్వర్టులు, సిమెంట్ రోడ్లు, ఎల్ఇడి లైట్లు, అని నారాయణ మేము అడక్కు ముందే చేశారని, నారాయణ సారే రావాలి, మా కోసం నగర అభివృద్ధి కోసం, మేము గెలిపించుకుంటామని ప్రజలు భరోసాని వారి యొక్క నమ్మకాన్ని తెలియజేస్తున్నారు. చంద్రన్న అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ళకే పింఛన్ అందించనున్నారు, అలాగే ప్రతి పేదవాడి ఆరోగ్యానికి దేశంలోనే ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భీమా 25 లక్షలు, టిడిపి ప్రభుత్వం అందజేయనుంది, వచ్చే ప్రభుత్వంలో బలమైన స్థితిలో ఉండేందుకు, నెల్లూరు ఎంపీగా వీపీఆర్‌ని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణని భారీ మెజారిటీతో గెలిపించాలని అందరినీ అభ్యర్థించారు.



# భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలి

### - టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడే విధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్ళీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందని నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు వస్తాయని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తారని, ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి అందించనున్నారని అన్నారు. "కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనే నేను నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నా... నేను 24x7 ప్రజలమధ్యనే నెల్లూరు రూరల్‌లోనే ఉంటా. ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపండి. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి... గెలిపించండి." అని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**- టీడీపీ హయాంలోనే పెద్ద కొట్టాల అభివృద్ధి చెందింది**

**- ఎన్నికల ప్రజాగళం ప్రచారసభలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్**



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల మండలం పెద్దకోటల గ్రామంలో కొప్పుల శివ నాగిరెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రాముడు, రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సోమవా రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్య దర్శి తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో మనల్ని బయటకి గెంటేసారని... కుర్చీ ఎక్కడుం దో, టేబుల్ ఎక్కడుందో వెదుక్కోవడానికే 6 నెలలు పట్టిందన్నారు. చంద్ర బాబు తన అనుభవంతో పరిస్థితులను చక్కదిద్ది... అమరావతి నిర్మాణం ప్రారంభించారని అన్నారు. పోలవరం జెట్ స్పీడ్‌తో 72శాతం పూర్తి చేశారని, ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అన్ని జిల్లాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా, రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్‌గా, గోదావరి జిల్లాల ను ఆక్వాహబ్‌గా... ఇలా ప్రతి జిల్లాకు ఒక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని... కియా, ఫ్యాక్స్‌కాన్, టీసీఎల్, హెచ్‌సిఎల్, హీరో, అశోక్ లేల్యాండ్ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. చంద్రబాబు ప్రతినిత్యం ప్రజల భవిష్యత్తు కోసమే ఆలోచిస్తారని, మీ పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే మీ కుటుంబం పరిస్థితులు మారతాయని బలంగా నమ్ముతారన్నారు. నంద్యాల విషయానికొ స్తే నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవి ఎటువంటి అభి వృద్ధి చేయలేదని, తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుంటూ శిలాఫల కాలు కట్టుకుంటూ ఓపెన్ చేసుకుంటున్నాడని అన్నారు. పెద్ద కొట్టాల అభివృద్ధి చేసింది తెలుగు దేశం పార్టీనేనని... అప్పుడు వేసిన రోడ్లు ఇంతవరకు ఉన్నాయన్నారు. అయ్యలూరు మెట్ట దగ్గర నుంచి లింక్ రోడ్డు సర్వీస్ను ఏర్పాటు చేసి మహానందికి పోయే భక్తులకు రోడ్డు వేపించిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతున్నాను. మీరందరూ కలిసి మళ్లీ ఒకసారి నన్ను ఆశీర్వదిస్తే ఖచ్చితంగా పెద్ద కొట్టాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధాకర్, రవి, టీడీపీ, జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజమండ్రిలో శెట్టిబలిజ, గౌడ నాయకుల ఆత్మీయ సమావేశం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న దగ్గుబాటి పురంధరేశ్వరి, రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆదిరెడ్డి వాసు..



రాజమండ్రి (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో శెట్టిబలిజ గౌడ ఆత్మీయ సమావేశం జరిగింది.రాష్ట్ర టీడీపీ శెట్టిబలిజ సాధికారిక కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు వేలాది సంఖ్యలో శెట్టిబలిజ, గౌడ కులస్తులు హాజర య్యారు. రాజమండ్రి పార్లమెంటు ఎన్డీయే అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురంధరేశ్వరి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజమండ్రి ఎమ్మెల్యే ఎన్డీయే అభ్యర్థి ఆదిరెడ్డి వాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభాధ్యక్షులు కుడిపూడి సత్తిబాబు మాట్లా డుతూ... గీత కులాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీయేనని ఆయన అన్నారు. మద్యం షాప్‌లలో 10 శాతం రిజర్వేషన్ ఇచ్చి గీత కులాలను ఆర్థికంగా ఆదుకోవడానికి అవకాశం కల్పించిన చంద్ర బాబును ముఖ్య మంత్రి చెయ్యాలని కోరారు. పార్లమెంటు అభ్యర్థి పురంధరేశ్వరి మాట్లాడుతూ రాజమ హేంద్ర వరాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి పదంలోకి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.జగన్ పరిపాలనలో రాజమహేంద్రవరం బ్లేడ్ బ్యాచ్ లకు, గంజాయి కి అడ్డగా తయారయిందని అలాగే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని చెప్పారు. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గీత కార్మికులకు జనసేన టిడిపి బిజెపి ప్రభుత్వం వస్తే బ్రాందీ షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికులను ఆదుకుంటామని మేనిఫెస్టోలో పొందుపరిచారని వివరించారు. అలాగే మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేలు చొప్పున తల్లి ఖాతాలో వేస్తారని చెప్పారు.సంక్షేమానికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని కితాబు ఇచ్చారు.పెన్షన్ ప్రవేశ పెట్టిందే టీడీపీ పార్టీ అని గుర్తు చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ 4వేల రూపాయలు అందజేస్తామని అన్నారు.బీసీలంతా రాజమండ్రి పార్లమెంటు ఎన్డీఏ అభ్యర్థిని దగ్గుపాటి పురంధరేశ్వరినీ అసెంబ్లీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసును అలాగే జిల్లాలో ఉన్న ఎన్డీఏ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ బీసీలను గుర్తించిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని బీసీ లకు ప్రతేక రక్షణ చట్టం అమలుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ చందర్ శేషు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు రెడ్డి మణి ఈశ్వరరావు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, బుడ్డిగ రాధ, బుడ్డిగ రవి, గోపాలకృష్ణ, కట్టా సత్యనారాయణ, అనే చిన్నా, సంసని ప్రసాద్, చింతపల్లి నాని, తదితరులు పాల్గొన్నారు.



వినుకొండ నియోజకవర్గం, నూజెండ్ల మండలం, లింగముక్కపల్లి గ్రామం నుండి వైసీపీని వీడి టీడీపీలోకి దాదాపు 20 కుటుంబాలు చేరిక.. వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అమిత్ షా ప్రశ్నలకు ఏం సమాధానం చెబుతావు జగన్ రెడ్డీ

- కమీషన్ల కక్కుర్తి వల్లే పోలవరం ప్రాజెక్టు పూర్తికాలేదన్న కేంద్ర హోంమంత్రి
- ప్రాజెక్టులో జరుగుతున్న పనులనూ ఆపేశారంటూ మాజీమంత్రి దేవినేని ఉమా మండిపాటు



అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు పూర్తికాకపోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ఆరోపణలపై జగన్ ఏం సమాధాన మిస్తారంటూ టీడీపీ నేత దేవినేని ఉమ ప్రశ్నించారు. జగన్ కమీషన్ల కక్కుర్తి వల్లే ప్రాజెక్టు పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయని ఆరోపిం చారు. స్వయంగా కేంద్ర మంత్రి ఈ విషయం వెల్లడించారని గుర్తుచేశారు. రివర్స్ టెండరింగ్ డ్రామాతో ప్రాజెక్టులో జరుగుతున్న పనులనూ ఆపేశారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తయ్యాయని దేవినేని ఉమ గుర్తుచేశారు. 2019 ఫిబ్రవరిలో టీఏసీ లో రూ.55,548 కోట్లకు చంద్రబాబు ఆమోదం తెచ్చారని వివరించారు. అయితే, జగన్ తన సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని ఉమ ఆరోపించారు. అధికారం చేతిలో ఉన్నా, పార్టీకి 33 మంది ఎంపీల బలం ఉన్నా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయలేదని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికాకపోవడానికి ముమ్మాటికీ జగన్ అవినీతే కారణమని దేవినేని ఉమ ఆరోపించారు.

## ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయి : వి.పి.ఆర్

- ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఉలవపాడు మండలంలో ఎన్నికల ప్రచారం
- ఘనంగా స్వాగతం పలికిన పల్లె ప్రజలు
- ఉలవపాడుకు ప్రత్యేక గుర్తింపు తేవాల్సి ఉంది
- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చంద్రబాబుతోనే సాధ్యం



నెల్లూరు (చైతన్యరథం): గత 5 సంవత్సరాల్లో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదని, అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉలవపాడు మండలంలోని వీరేపల్లి, కొల్లూరుపాడు, ఉలవపాడు, ఆత్మకూరులో కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్‌తో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా వి.పి.ఆర్‌కు, ఇంటూరికి మూడుపార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రచార రథంపై ఎక్కిన నేతలు.. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో స్థానికంగా కోలాహలం నెలకొంది. ప్రచారం వీరేపల్లి, రాజుపాలెం, కొల్లూరుపాడు, ఉలవపాడు మీదుగా ఆత్మకూరు వరకు సాగింది. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంత ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్థులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదు సంవత్సరాలుగా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని, గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గ్రామాల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉందన్నారు. చంద్రబాబు వస్తేనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు వస్తాయని అన్నారు. యువత ఉద్యోగావకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. ఈ వలసలను ఆపాలన్నా, గ్రామాలు బాగు పడాలన్నా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో ఉందంటే అది చంద్రబాబు నాయుడు ఫౌండేషన్ వల్లే సాధ్యమైందన్నారు. వైసీపీ నాయకులు గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఎవరూ భయపడొద్దని, వచ్చేది మన ప్రభుత్వమేనన్నారు. ఉలవపాడు మామిడికి చాలా ప్రాధాన్యం ఉందని, ఈ ప్రాంతంలో ఒక పల్ప్ పరిశ్రమలు తీసుకువస్తే స్థానికంగానే ఉపాధి లభిస్తుందని చెప్పారు. మన ప్రభుత్వం వస్తే ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇస్తారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని, అన్నదాతలకు ఏడాదికి 20 వేల ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. కాబట్టి ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావుని, ఎంపీగా తనను తప్పకుండా గెలిపించాలని కోరారు.

## గత ఐదేళ్లు బీసీలకు పదవులు అలంకారాలే.. అధికారాలు శూన్యమే!



- నిధులు లేవు, నమ్ముకున్నోలకి చిన్న లోన్ ఇచ్చిన పరిస్థితి లేదు
- బీసీలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్తాం
- పల్నాడు ప్రజలు కుల మతాలను చూడరు.. మంచి చేసే వారితోనే ఉంటారు
- యాదవుల ఆత్మీయ సమావేశంలో శ్రీకృష్ణదేవరాయలు, అరవింద్ బాబు

నరసరావుపేట (చైతన్యరథం): బీసీ సామాజిక వర్గానికి గడిచిన ఐదేళ్లలో పదవులు అలంకారానికే తప్ప, అధికారాలు శూన్యమని, ప్రతి ఒక్కరు గమనించాలని.. ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్ బాబు అన్నారు. సోమవారం నరసరావుపేట మండలం, రావిపాడు గ్రామంలో యాదవుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. బీసీలకు కార్పొరేషన్ కేటాయించారు గాని, అందులో నిధులు ఉండవని,, కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు, వారిని నమ్ముకున్న వారికి కూడా చిన్న లోన్ ఇచ్చే పరిస్థితి జరగలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, గడిచిన కాలంలో వారి సంక్షేమాన్ని కృషి చేసింది తెదేపానేనని అన్నారు. బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొస్తామని, నిధులు కేటాయించి, వారికి సముచిత గౌరవాలు కల్పిస్తామని అన్నారు. బీసీ డిక్లరేషన్తో, రక్షణ చట్టంతో వారికి కవచంలా పనిచేస్తామని అన్నారు. గడిచిన కాలంలో పల్నాడులో బీసీలపై దాడులు జరిగాయని, చంద్రయ్యను అమానుషంగా హత్య చేసిన ఘటనలు చూసామని.. ఇలాంటి పరిస్థితులను మార్చి ప్రశాంతమైన వాతావరణాన్నితీసుకొస్తామని అన్నారు.

బీసీలకు వచ్చే ఐదేళ్లలో పార్లమెంట్ వ్యాప్తంగా 50 కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన బీసీ సామాజిక వర్గ ప్రజలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం, ఇంటి నిర్మాణ బాధ్యతను టిడిపి తీసుకోబోతున్నట్లు చెప్పారు. పల్నాడు ప్రజలు కుల, మత, వర్గ భేదాలను చూడరని, ఎవరైతే మంచి చేస్తారో వారి వైపు నిలబడతారని, ఈ విషయాన్ని మేము సంపూర్ణంగా నమ్ముతున్నామని అన్నారు.



ఇంటి స్థలాలు ఇచ్చిన అభిమానం
రావులపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తకాలనీలో ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు కి భారీ సంఖ్యలో గుమ్మడికాయల దిష్టి,హారతులతో వినూత్న రీతిలో స్వాగతం పలికిన కాలనీ మహిళా సోదరీమణులు

## నా వ్యక్తిత్వం ఎలాంటిదో గుడివాడ ప్రజలకు తెలుసు

- నియోజకవర్గానికి ఏం చేశావో చెప్పుకునే దమ్ము కొడాలి నానికి ఉందా?
- పేదల కడుపు నిండాలంటే తాడేపల్లి ప్యాలెస్‌ను బద్దలుకొట్టాల్సిందే
- టీడీపీ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): నేనేమిటి, నా వ్యక్తిత్వం ఎలాంటిదో గుడివాడ ప్రజలకు బాగా తెలుసునని, నియోజకవర్గాన్ని అనేక ఏళ్లుగా ప్రాధినిధ్యం వహిస్తున్న కొడాలి నాని ప్రజలకు చేసిన మేలేంటో చెప్పే దమ్ముందా? అని టీడీపీ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. తాడేపల్లి ప్యాలెస్‌ను బద్దలుకొడితేనే పేదల కడుపు నిండుతుందని... క్లాస్‌వార్ అంటే అదేనని రాము వెల్లడించారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెనిగండ్ల రాము సమక్షంలో గుడ్లవల్లేరు మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ... మాయ మాటలు, గారడీలతో ప్రజల్ని అన్నివేళలా మోసం చేయలేరని, ప్రజల కష్టాలేంటో తెలియాలంటే కొడాలి నాని ప్రజాక్షేత్రంలో తిరగాలని సూచించారు. జగన్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో అబద్ధాల పుట్టగా మారిందని, దాన్ని ప్రజలెవరూ విశ్వసించడం లేదన్నారు. కూటమి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, అన్ని వర్గాల సంక్షేమం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు జతకట్టాయని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమం పేరుతో దగా చేశారని, రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.1000 లాగేశారని అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చేశారని అన్నారు. టీడీపీ కూటమిని గెలిపిస్తే సంక్షేమాభివృద్ధి సాధ్యమని, భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. జూన్ 4 తర్వాత మన ప్రభుత్వం వస్తుందని, సంపద సృష్టించి పేదల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత చంద్రబాబు తీసుకుంటారని రాము పేర్కొన్నారు. గుడివాడలో యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మారుమూల గ్రామాలకు సైతం తాగు, సాగు నీరు అందిస్తామని రాము ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని వెనిగండ్ల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పెసరమిల్లి గ్రామ వైసీపీ నాయకులు అల్లూరి ఆదియ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వైసీపీ పాలన అంతానికి కేవలం 7 రోజులు మాత్రమే

- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం (చైతన్యరథం): నకిలీ రత్నాలతో ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి, అవినీతి వైసీపీ పాలన అంతానికి కేవలం 7 రోజులు మాత్రమే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు అన్నారు.

గడిచిన నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి అనేదే లేకుండా కనుమరుగైన పరిస్థితి కనిపిస్తోందని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధితోపాటు నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిరాజు) పేర్కొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని కాట్రేనికోన మండలం బలుసుతిప్ప,కొత్తపాలెం,మొల్లేటిమొగ,పోరా గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సుబ్బరాజు తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు ఇంటింటా తిరిగి రాబోయే కూటమి ప్రభుత్వం చేపట్టనున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధికి వచ్చే మే 13 వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.

## బొండా ఉమాకు ప్రాణహాని ఉంది



- తక్షణమే భద్రత పెంచండి...
- ఎన్నికల సంఘాన్ని కోరిన లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుకి రక్షణ కల్పించాలని, ప్రస్తుతం ఉన్న 1o1 గన్‌మెన్ల స్థానంలో 4o4 గన్‌మెన్‌లను నియమించాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి ముకేష్ కుమార్ మీనాకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన సమస్యాత్మక నియోజకవర్గాలలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం గుర్తించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సాయిరాం ప్రసాద్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పర్యటించారని, ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిపైనే గులకరాయి దాడి జరిగిందని, కానీ ఆ దాడి ఎవరు చేశారో? అనే విషయంపై సమగ్ర విచారణ జరపకుండా... ఈ కేసులో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావును ఇరికించే ప్రయత్నం చేశారని అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు తాను ఓడిపోతాననే భయంతో... నియోజకవర్గ ప్రజల వైసీపీకి సహకరించక పోవడంతో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి అక్రమ కేసులో ఇరికించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇప్పటికి గులకరాయి కేసులో టీడీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న తరుణంలో మా నాయకుడు బొండా ఉమాపై అధికార పార్టీ నాయకులు దాడులు చేసే అవకాశం ఉందని, ఆయన ప్రాణాలు హాని ఉంది కాబట్టే తక్షణమే భద్రత పెంచాలని సాయిరాం ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.

## సీఎస్ జవహర్‌రెడ్డిని సైతం బదిలీ చేయాలి

- డిమాండ్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం) : రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో అనేక మంది పండుటాకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పింఛను సొమ్ము తీసుకునేందుకు వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు వర్ణనాతీతమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక మంది పింఛనుదారులు బ్యాంక్ అకౌంట్లు యాక్టివ్ లో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది వృద్ధులు అధిక ఎండల కారణంగా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో సచివాలయ సిబ్బంది చేత ఒక్కరోజుల పింఛన్ ఇంటింటికి అందించే చర్యలు చేపట్టకుండా బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాధ్యతారాహిత్యంతో ఉన్న అధికారులను ఏవిధంగా ఎన్నికల కమిషన్ తొలగిస్తుందో అదేవిధంగా రాష్ట్ర సీఎస్ ను సైతం విధుల నుంచి బదిలీ చేయాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. వైసీపీకి అనుకూలంగా సీఎస్ జవహర్ రెడ్డి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ల జారీలో సీఎస్ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు సరైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో వైసీపీ నాయకులు టీడీపీకి చెందిన ప్రచార రథాలు తగలబెట్టడం, టీడీపీ నాయకులే లక్ష్యంగా దాడులకు తెగబడటం వంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికలకు పటిష్టమైన భద్రత కల్పించాలని, ఆదిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.



ఆలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిని కలిసిన మందకృష్ణ మాదిగ

# మహాకూటమి అధికారంలోకి వస్తే పేదలందరికీ సంక్షేమ పథకాలు

- మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్
- మండుటెండలో చిననందిగామ, భీమవరప్పాడు గ్రామాల్లో ప్రచారం



మైలవరం (చైతన్యరథం): మహాకూటమి అధికారంలోకి వస్తే పేదలందరికీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు చేస్తామని, పేదలకు పింఛన్ సొమ్మును రూ.4వేలకు పెంచి అందజేస్తామని మైలవరం తెదేపా మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జి.కొండూరు మండలంలోని చిననందిగామ, భీమవరప్పాడు గ్రామాల్లో మండుటెండలో ఆయన సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. టీడీపీ మహాకూటమి అధికారంలోకి రాగానే 18 ఏళ్ళ నుంచి 50 ఏళ్ల లోపు మహిళలకు నెలకు 1500 రూపాయల చొప్పున అందజేస్తామని అన్నారు. 50 ఏళ్ళు పైబడిన వారందరికీ నెలకు రూ.4వేల పింఛన్ ఇస్తామని అన్నారు. అమ్మకు వందనం పథకం కింద చదువుకునే బిడ్డలు ఉన్న తల్లులకు రూ.15 వేలు చొప్పున ఇస్తామని అన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని అన్నారు. మహిళలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. మహిళలు అందరూ చైతన్య వంతులై ఏపీలో మహాకూటమికి సంపూర్ణ మద్దతు ఇచ్చి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమరావతి రాజధానిని సర్వనాశనం చేసిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతానికి పూర్తిగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. వేరే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తను నిధులు తీసుకొచ్చి మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేశానన్నారు. అభివృద్ధితో కూడిన సంక్షేమం తెలుగుదేశం పార్టీ మహాకూటమితోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై మే 13వ తేదీన జరుగుతున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నవరత్నాలపై జగన్‌రెడ్డి చెప్పినవన్నీ ఆచరణలో నీటి మూటలే !

- 59వ డివిజన్‌లో బొండా ఎన్నికల ప్రచారం



విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 59వ డివిజన్ రామ నగర్ కాలని నుండి సింగ్ నగర్ దాబా కొట్లు వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ఎన్నికల ప్రచారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బొండాఉమ మాట్లాడుతూ..గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధే తప్ప ఈ వైసీపీ పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగలేదు అని, చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి, పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది, జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు కి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అని అన్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ అచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్‌లు కూడా వచ్చే పరిస్థితి లేదని, ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాల లోనే బట్టబయలైందన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎన్నికలకు ఇంకా 7 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉందని.. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణయుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాథ్ చిన్నిని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొండా ఉమామహేశ్వర రావుకి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు నాయుడు, జాన్ వలి, రాజేష్, పర్వీన్, జనసేన నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల బతుకులు కూల్చేసిన జగన్

- ఇసుక కొరతతో భవన నిర్మాణకార్మికులపై తీవ్ర ప్రభావం
- సంక్షేమ పథకాలనూ నిలిపేసిన వైసీపీ ప్రభుత్వం
- మండిపడ్డ టీడీపీ నేత గళ్ళా మాధవి, జంగా కృష్ణమూర్తి




గుంటూరు (చైతన్యరథం): వైసీపీ అధికారంలో వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికులకు కన్నీళ్లే మిగిలాయి. కార్మిక సంక్షేమాన్ని సీఎం జగన్ పూర్తిగా విస్మరించారు. జగన్ జమానాలో కార్మికులకు ఉపాధి కరవై బతుకు భారమైందని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి, టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి ధ్వజమెత్తారు. సోమవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక సోదరుల ఆత్మీయ సమావేశంలో గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలకు భరోసా కరువైందన్నారు. తెలుగుదేశం హయాంలో రూ.1500 లోపు మాత్రమే లభించిన ట్రాక్టర్ ఇసుక... ఇప్పుడు రూ.6వేలకు పెరిగిందన్నారు. గడిచిన ఐదేళ్ళగా భవన నిర్మాణం కార్మికుల భవిష్యత్ అంధకారంలోకి వెళ్ళిందని, ఇప్పటికైనా కార్మికులు వాస్తవ పరిస్థితులను గుర్తించాలని మాధవి కోరారు. వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే కార్మికులు రాష్ట్రం విడిచి పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్ళాల్సిందేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కార్మికులకు భరోసా లభిస్తుందని తెలిపారు. ఇసుకను ఉచితంగా అందజేస్తామని ఆమె తెలిపారు.

జంగా కృష్ణ మూర్తి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, వివాహ ప్రోత్సాహక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శేషగిరిరావు, సింహాద్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

**- మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర ఎన్నికల ప్రచారం**

**మచిలీపట్నం (చైతన్యరథం):** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా... రాష్ట్రంలో మైనారిటీలు మనుగడ సాగించాలన్నా... వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీమంత్రి కొల్లురవీంద్ర వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మచిలీపట్నం 26, 27, 38 డివిజన్‌లలో ఆయన పర్యటించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లింపై ఎన్నో దాడులు జరిగాయని, ఎంతోమంది మైనారిటీలను జగన్ పొట్టనబెట్టుకున్నారని ధ్వజమెత్తారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టడంతో ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుందని, చిత్తూరు పదోతరగతి విద్యార్థిని మిస్బా వైసీపీ నాయకుల దుశ్చ ర్య వల్లే ప్రాణాలు కోల్పోయిందని అన్నా రు. ముస్లిం సోదరులకు తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన దుల్హన్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ ప్రభుత్వం లో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం సోదరలకు 50 ఏళ్లకే పింఛన్ అందజేస్తామని కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

**జగన్‌రెడ్డికి మించిన డ్రామా ఆర్టిస్టు పేర్ని నాని**

బందర్‌లో పేర్ని నాని చేయని అరాచకం లేదని, రూ.500 కోట్ల విలువ చేసే భూమిని కబ్జా చేసి పార్టీ ఆఫీస్ నిర్మించారని, వైసీపీ అక్రమాలపై పోరాడుతున్నందుకు నాపై 24 అక్రమ కేసులు



పెట్టించారని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేవారు. జగన్ రెడ్డి కోడికత్తి డ్రామా ఆడితే... పేర్నినాని తాపీ డ్రామా ఆడారని అన్నారు. వైసీపీ హయాంలో పేర్ని నాని నాపై అనేక అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయాలని చూశాడని, కానీ కేసులకు భయపడి ఇంట్లో కూర్చులేదన్నారు. జైల్లో నుంచి వచ్చిన మరుసటి రోజు నుంచే రోడ్డెక్కి ప్రజా సమస్యలపై పోరాటం మొద లుపెట్టానని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బందరు అభివృద్ధే నా ఆకాంక్ష ఈ ప్రాంతాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దడమే నా ముందున్న లక్ష్యమని పేర్ని నాని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూట మి అభ్యర్థులను గెలిపించాలని కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో 203 పోస్టల్ బ్యాలెట్లు వినియోగం

**- ఎన్నికల్లో పాల్గొన్న వివిధ విభాగాల ఉద్యోగులు**

**గన్నవరం (చైతన్యరథం) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ అయిన జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించి ఎన్నికల డ్యూటీ వేసిన వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బంది కేటగిరిలో పోలీసులు, వైద్య సిబ్బంది, రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయ సిబ్బంది, అత్యవసర సర్వీసుల సిబ్బంది, ఎయిర్ పోర్ట్ సిబ్బంది, ఆర్.టి.సి సిబ్బంది, రైల్వే సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మొత్తం 265 మందికి సంబంధించి సోమవారం పోలింగ్ జరిగింది. ఈ 265 మంది గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలకు సంబంధించి ఓటర్లుగా ఉన్నారు. ఈ 265 మందిలో 203 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 76.60% పోలైంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ పోలింగ్‌ను వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల ఏజెంట్లు పరిశీలించటం జరిగింది. ఈ పోలింగ్‌ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఎన్నికల ఏజెంట్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, తెలుగుదేశంపార్టీ తరపున ఎన్నికల ఏజెంటు గూడవల్లి నరసింహారావు, స్వతంత్ర అభ్యర్థి పొట్లూరి శ్రీదేవి తరపున ఎన్నికల ఏజెంట్ బొప్పన హరికృష్ణ తదితరులు పరిశీలించారు.

ఈ పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి ఉంగుటూరు తహసీల్దార్ జె.వి.సుబ్బారావు పర్యవేక్షణలో జరిగింది. ఈరోజు సాయంత్రం పోలింగ్ ముగిసిన తరువాత ఈ పోస్టల్ బ్యాలెట్ లను రిటర్నింగ్ అధికారిణి గీతాంజలి శర్మ మరియు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి భద్రపరిచారు. మొత్తం 1,313 పోస్టల్ బ్యాలెట్లలో మొన్న, నిన్న, ఈరోజు కలిపి 1,109 మంది వినియోగించుకోగా మిగిలిన వారు ఈ నెల 7వ తేదీన అనగా రేపు వినియోగించుకునే అవకాశం ఉంది. దీనికి సంబంధించి గత రెండు రోజులుగా ఓటు వెయ్యలేక మిగిలిపోయిన పి.ఓ మరియు ఏ.పి.ఓ ఇతర పోలింగ్ సిబ్బంది అన్ని కేటగిరీలవారు రేపు జరిగే పోలింగ్ లో వినియోగించుకోవచ్చని రిటర్నింగ్ అధికారిణి గీతాంజలి శర్మ తెలియచేశారు. గన్నవరం నియోజకవర్గంలో ఓటు ఉండి ఇతర జిల్లాల్లో పోలింగ్ డ్యూటీ పడిన సిబ్బంది ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం 12డి సమర్పించకపోతే రేపు పోలింగ్ డ్యూటీ ఆర్డర్, గుర్తింపు పత్రాలతో తాజాగా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకుంటే అర్హత ఉన్న వారందరికీ వెంటనే మంజూరు చేసి అదేరోజు ఓటు వెయ్యటానికి అవకాశం కల్పిస్తామని ఆర్.ఓ తెలిపారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు పోలింగ్ స్టేషన్లలో జరిగిన పోలింగ్ లో టిడిపి తరపున తంగిరాల శ్రీనివాస్, జాస్తి వెంకటేశ్వరరావు, కాసర్నేని శ్రీనివాసరావు, బొర్రా హేమచందర్ తదితరులు పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లు కె.షఫి కుమార్, జి.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




# కబ్జాలు, సెటిల్మెంట్లు చేసే వారిని ఓడించాలి

**- 9వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ**

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** జగన్మోహన్ రెడ్డి పాలనలో వైకాపా నాయకులు మూడు కబ్జాలు, 6 సెటిల్మెంట్లుతో ధర్జాగా ఉన్నారని, ఇటువంటి వారిని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, గజదొంగల చేతుల్లోంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ తెలియజేశారు. సోమవారం సాయంత్రం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పరిధిలోని చంద్రమౌళి నగర్, చర్మాస్ రోడ్, మౌళాలి టవర్స్ రోడ్ ఏరియాలలో తెదేపా, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు గద్దె రామ్మోహన్, కేశినేని చిన్నిల విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. విజయవాడలో గత చరిత్ర పునరావృతం అయ్యేలా వైకాపా వారు గూండాగిరి చేస్తున్నారని, ఎటువంటి పదవులు లేకుంటేనే ఇన్ని చేస్తే అటువంటి వారికి ఓట్లు వేస్తే ఇంకెన్ని చేస్తారో ప్రజలు గ్రహించుకోవాలన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు, భూమాఫియాను అంతమొందించేందుకు, అమరావతిని తిరిగి రాష్ట్ర రాజధానిని చేయడానికి, ఆంధ్రరాష్ట్ర జీవనాడి పోలవరాన్ని పూర్తి చేసుకునేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని అందు కోసం ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. నిబద్ధతగా పనిచేస్తున్నందునే చెన్నుపాటి గాంధీపై దాడి చేసి కన్ను పొడిచారని స్వాతంత్ర్యం వచ్చాక ఇటువంటి రాజకీయ దాడులు



ఎన్నడూ జరగలేదన్నారు. దేవాలయం లాంటి పార్టీ ఆఫీసును ధ్వంసం చేశారని, పట్టాభి ఇంటిపై దాడి చేసి ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురుచేశారన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆశయం లేనివారే అరచకాలను ఎంచుకుంటారని, గద్దె రామ్మోహన్ ఆశయం అయితే, వైకాపా వారిది అరచకామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని గద్దె అనురాధ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి కాంతిశ్రీ గాంధీ, యలమంచిలి దేవేంద్ర, అన్నాబత్తు శ్రీదేవి, చిలకలపూడి లక్ష్మణరావు, మొటపర్తి లక్ష్మీ, కడియాల భవానీ, వల్లభనేని సుబ్బారావు, సైకం సుధీర్, మల్లెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీని వీడుతున్న నాయకులు, కార్యకర్తలు

**- టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**- వైసిపి నుంచి టిడిపి లోకి కొనసాగుతున్న వలసలు**
**- మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి అధికార ప్రతినిధి ఏలేశ్వరపు జగన్మోహన్ రాజు**
**- పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన శివనాథ్**
**- చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న జగన్మోహన్ రాజు**

**విజయవాడ (చైతన్యరథం) :** రాష్ట్ర ప్రజల్లోనే కాదు...వైసిపి నాయకులు కార్యకర్తల్లో కూడా రాష్ట్రాభివృద్ధి జరగాలనే ఆకాంక్ష బాగా పెరిగింది. ఆ అభివృద్ధి చంద్రబాబు వల్లే సాధ్యమని నమ్ముతున్నారు. అందుకే ఎన్టీఆర్ జిల్లాలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ వీడి టిడిపిలో వస్తున్నారని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మూడు రోజుల క్రితం నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో జాయిన్ అయిన విజయవాడకి చెందిన వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలేశ్వరపు జగన్మోహన్ రావు, ఏపి బ్రాహ్మణ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఎమ్.నాగేంద్ర బాబు సోమవారం మర్యాద పూర్వకంగా కేశినేని శివనాథ్ ను కలిశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ పార్టీ పసుపు కం డువాలు కప్పి స్వాగతం పలికారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. చంద్రబాబు వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందటంతో పాటు రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని విశ్వసించి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వీరిద్దరికి అభినందనలు తెలియజేశారు. జగన్ నియంతృత్వ విధానాలతో విసిగి ఆ పార్టీ నాయకులు వారి హోదాలను వదిలిపెట్టి ఎన్డీయే కూటమి గెలుపు కోసం టిడిపిలోకి వస్తున్న వైసిపి నాయకులకి ఆహ్వానం పలికారు. ప్రస్తుత రాష్ట్రంలోని పరిస్థితి చూస్తుంటే ఎన్డీయే కూటమి భారీ మెజార్టీతో అధికారంలోకి రాబోతుందన్నారు.దేశంలో మోడి, రాష్ట్రం లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చంద్రబాబు పాలన సాగుతుంద న్నారు. మనందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకోవటంతో పాటు, పిల్లల భవిష్యత్తు కోసం ఎన్డీయే కూటమికి విజయం అందించటం ఎంతో అవసరం అని చెప్పారు. ఎన్నికలకు ఇంకో ఐదు రోజుల సమయం మాత్రమే వుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఎన్డీయే అభ్యరుల గెలుపుకి కృషి చేయాలన్నారు.

ఆ తర్వాత ఏలేశ్వరపు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ.. వైసిపి వీడి టిడిపిలోకి చేరటానికి ప్రధాన కారణం రాష్ట్రాభివృద్ధి కోసమన్నారు. ఇంకో కారణం జగన్ రెడ్డి కులాలుగా వీడిగొట్టి ప్రజల మధ్య విబేధాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలనుకోవటం అని చెప్పారు. దేవాలయాల్లో అర్చకుల పరిస్థితి చాలా దారుణంగా వుంది. మా పరిస్థితి చెప్పుకోవటానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవకాశం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి ఏడు వేల ఎనిమిది



వందల కోట్లు రూపాయాలు ఇచ్చినట్లు చెబుతున్నారు.ఒక బ్రాహ్మణ సంక్షేమానికే ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తే.. మిగిలిన సామాజిక వర్గాలు ఎన్ని వేల కోట్లు ఖర్చు చేశారో ఆ వివరాలు కూడా చెప్పాలన్నారు. బ్రాహ్మణ సంక్షేమానికి ఖర్చు చేసినట్లు చెబుతున్న ఏడు వేల ఎనిమిది వందల కోట్ల ఏ విధంగా ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో బ్రాహ్మణ సమాజానికి తీవ్ర అన్యాయం జరిగింది అందుకే రాష్ట్రంలో బ్రాహ్మణ సంఘాలు మొత్తం టిడిపి కి మద్దతుగా వుంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పురం పురోహిత సంఘం అధ్యక్షుడు చైతన్య శర్మ, విజయవాడ పురోహిత సంఘం అధ్యక్షుడు వంగల రామకృష్ణ, బిజెపి రాష్ట్ర నాయకులు చెరువు రామకోటయ్య పాల్గొన్నారు.

చైతన్యరథం

# నేడు మూడో దశ పోలింగ్

♦ 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 94 స్థానాల్లో ఓటింగ్

♦ బరిలో అమిత్ షా, డింపుల్ యాదవ్, సుప్రియా సూలె, దిగ్విజయ్ సింగ్



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఏడు దశల్లో జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మూడో దశ పోలింగ్ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 94 స్థానాల్లో జరగనున్నది. ఇప్పటికే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసేశారు. మూడో దశ ఎన్నికల్లో గుజరాత్‌లో ఉన్న మొత్తం 26 స్థానాలకు తోపాటు కర్నాటకలో 14, మహారాష్ట్ర 11, ఉత్తరప్రదేశ్ 10, మధ్యప్రదేశ్‌లో 8, చత్తీస్‌ఘర్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్, అస్సాంలో నాలుగేసి స్థానాలు చొప్పున, గోవాలో రెండు, దాద్రానగర్ హవేలి, డమ్ము అండ్ దయిలో రెండు, జమ్ము అండ్ కాశ్మీర్‌లో ఒక స్థానంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ 94 స్థానాల్లో 1351 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ దఫా ఎన్నికల్లో చాలా మంది ప్రముఖులు బరిలో ఉన్నారు. గుజరాత్‌లోని గాంధీ నగర్ నుండి అమిత్ షా, మధ్యప్రదేశ్‌లోని గుణా నుండి జ్యోతిరాధిత్య సింధియా, ఉత్తర ప్రదేశ్‌లోని మెయిన్‌పూరి నుండి సమాజ్‌వాదీ పార్టీ ఛీఫ్ అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్, మహారాష్ట్రలోని బారామతి నుండి శరద్ పవార్ కూతురు సుప్రియా సూలె, మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్ నుండి కాంగ్రెస్ నేత డిగ్విజయ్ సింగ్, మధ్యప్రదేశ్‌లోని విదీషా నుండి మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్, కర్నాటకలోని ధర్వాడ నుండి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, పశ్చిమ బెంగాల్లోని బర్హంపూర్ నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి, ఇంకా పలువరు ప్రముఖులు పోటీలో ఉన్నారు.

## మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో గుట్టల కొద్ది నగదు

### - జార్ఖండ్‌లో ఈడీ దాడులు



**రాంచీ:** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జార్ఖండ్‌లో పెద్ద ఎత్తున నగదు లభ్యమైంది. రాంచీలోని పలు ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేస్తున్న క్రమంలో జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగీర్ ఆలం వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్న సంజీవ్ లాల్ సహాయకుడి ఇంట్లో నుంచి భారీ మొత్తంలో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు వెలుగులోకి రావడంతో అవి చూసిన అధికారులు సైతం షాక్ తిన్నారు. ఆ మొత్తం నగదు దాదాపు రూ. 20 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది.

ఈడీ అధికారులు విడుదల చేసిన వీడియోలో పెద్ద ఎత్తున ఉన్న నోట్లను ఇంట్లో ఎలా ఉంచారో చూడొచ్చు. వాటిలో బ్యాగులు, సూట్‌కేసులు, పాలిథిన్‌లలో చుట్టిన నోట్ల కట్టలు ఉన్నాయి. అయితే వీరేంద్రరామ్ కేసులో సంజీవ్ లాల్ ఇంటి నుంచి ఈడీ భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకుంది. చీఫ్ ఇంజనీర్ వీరేంద్రరామ్ రూ.100 కోట్ల ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. గత సంవత్సరం అతన్ని ఈడీ అరెస్టు చేసింది. అతని వద్ద నుంచి కొంతమంది జార?ండ్ రాజకీయ నాయకులతో లావాదేవీలు జరిపిన పెన్ డ్రైవ్‌ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు అర డజను ప్రదేశాలలో ఈడీ దాడులు నిర్వహిస్తోంది. సస్పెండ్ చేయబడిన చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర రామ్, అతని సన్నిహితుల స్థావరాలపై కూడా ఈడీ చర్యలు తీసుకుంటోంది. కొన్ని పథకాల అమలులో అవకతవకలకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర రామ్‌ను ఫిబ్రవరి 2023లో ఈడీ అరెస్టు చేసింది. ఆ క్రమంలో 2023 ఫిబ్రవరి 21న రాంచీ, జంషెడ్‌పూర్, జార్ఖండ్, బీహార్, ఢిల్లీలోని మరికొన్ని ప్రదేశాలలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, ఆ తర్వాత అతన్ని అరెస్ట్ చేశారు.

## ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థి దారుణ హత్య..!



**ఆస్ట్రేలియా :** ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ సిటీలో భారత్‌కు చెందిన నవజీత్ సంధూ అనే 22 ఏళ్ల విద్యార్థి దారుణహత్యకు గురయ్యాడు. సాటి విద్యార్థులే అతడిని దారుణంగా కత్తితో పొడిచి చంపారు. విద్యార్థుల మధ్య జరిగిన గొడవే అతని హత్యకు దారితీసింది. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ ప్రాంతానికి చెందిన నవజీత్ సంధూ 2022 నవంబర్‌లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లి చదువుకుంటున్నాడు. ఇంతలో ఇలా ప్రాణాలు కోల్పోయాడు. హర్యానా రాష్ట్రానికే చెందిన ఇద్దరు సోదరుల మధ్య జరిగిన గొడవ పెద్దదై తన కొడుకు ప్రాణాల మీదికి తెచ్చిందని నవజీత్ తండ్రి జితేందర్ సంధూ చెప్పారు. తమకు ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో నవజీత్ మిత్రులు ఫోన్ చేశారని, నవజీత్ మరణించాడని చెప్పారని అన్నారు. నవజీత్ తోటి విద్యార్థులే గొడవపడి మధ్య అడ్డుకోబోయి తన కొడుకును చంపేశారని విలపించారు. శ్రావణ్‌కుమార్ అనే విద్యార్థి తన రూమ్మేట్స్‌తో గొడవపడి నవజీత్ ఫ్లాట్‌కు వెళ్లాడని, తర్వాత అతని రూమ్మేట్‌కు ఫోన్ చేసి బయటికి రావాలని డిమాండ్ చేశారని, దాంతో శ్రావణ్ తనకు తోడుగా రమ్మనడంతో నవజీత్ వెళ్లాదని జితేందర్ సంధూ తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్‌పై కత్తితో దాడి చేస్తున్న వాళ్లను అడ్డుకునేందుకు ప్రయత్నించగా నవజీత్‌ను పొడిచారని వెల్లడించారు. కాగా, నవజీత్‌ను పొడిచిన అనంతరం నిందితులు పారిపోయారని, వాళ్ల కోసం గాలిస్తున్నామని మెల్‌బోర్న్ పోలీసులు చెప్పారు. నిందితులు నవజీత్ ఛాతిపై మూడు సార్లు పొడిచారని తెలిపారు. కాగా తన కొడుకు మృతదేహాన్ని సాధ్యమైనంత తొందరగా భారత్‌కు రప్పించాలని జితేందర్ సంధూ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

## రాహుల్ గాంధీలో సత్తా లేదు : రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలో సత్తా లేదని, అయితే ఆయన పార్టీ హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ఆయన పీటీఐతో శనివారం మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించారు. ఎన్డీయే కూటమి 400కు పైగా సీట్లు సాధిస్తుందని, బీజేపీ 370కి పైగా సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్ర, తెలంగాణలోనూ మెరుగైన సంఖ్యలో సీట్లు గెలుస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే యూనిఫామ్ సివిల్ కోడ్, ఒకే దేశం.. ఒకే ఎన్నికపై ముందడుగు పడుతుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడంగాని, రిజర్వేషన్లను రద్దు చేయడంగానీ బీజేపీ ఎప్పటికీ చేయబోదని స్పష్టం చేశారు.

## ఒడిశాలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్

- ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీజేడీ - ప్రధాని మోదీ



**భువనేశ్వర్:** ఒడిశాలో రెండు యాగాలు జరుగుతున్నాయని.. ఒకటి దేశంలో మరోసారి ఎన్డీఏ సర్కార్ ఏర్పాటు చేయ దానికి, మరోకటి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని డబల్ ఇంజిన్ సర్కార్ కోసమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ సోమవారం బెహ్రాంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఒడిశాలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతోందని మీ ఉత్సాహం తెలియజేస్తోంది. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం అందించడానికి నేను ఒడిశా వచ్చాను. అధికారంలోకి రాగానే మేం ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేరుస్తాం. ఇది మోదీ హామీ. ఇక్కడ అధికారంలో ఉన్న బిజు జనతా దళ్ ప్రభుత్వ గడువు జూన్ 4తో ముగుస్తుంది. జూన్ 10న భువనేశ్వర్‌లో బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. ఇవాళే మీ అందరినీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నా" అని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

**ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు..**

ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీ అధికార బీజేడీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలపై మండిపడ్డారు. సీఎం నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ సర్కార్ ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని.. పేదల సంఖ్య రాష్ట్రంలో విపరీతంగా పెరిగిందని.. అందుకు బీజేడీ, కాంగ్రెస్ పార్టీలు బాధ్యులని అన్నారు. రాష్ట్రంలో 50 ఏళ్లు కాంగ్రెస్, 25 ఏళ్లు బీజేడీ పాలించాయని.. పేదల సంఖ్య పెరగడంపై ఆయా పార్టీలు ఏం సమాధానం చెబుతాయని ప్రశ్నించారు. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని మోదీ కోరారు. ఒడిశాలో మే 13న ఒకేసారి అసెంబ్లీతో పాటు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్ఐఏ దర్యాప్తునకు ఎల్జీ సక్సేనా సిఫార్సు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సోమవారం మరో బాంబు పేల్చారు. నిషేధిత ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాద సంస్థ 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు నిధులు అందాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో దర్యాప్తు జరిపించాలని కేంద్రానికి సిఫార్సు చేశారు. కేంద్ర హోం కార్యదర్శికి ఈ మేరకు లేఖ రాశారు. కాగా, ఉగ్రవాది దేవేంద్ర పాల్ భుల్లర్‌ను విడుదల చేయడానికి, దేశంలో ఖలిస్థానీ అనుకూల భావాలను ప్రోత్సహించడానికి వాంటెడ్ టెర్రరిస్ట్ గురుపత్వంత్ పన్నూన్ స్థాపించిన నిషేధిత ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాద సంస్థ 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు 16 మిలియన్ డాలర్లు అందాయని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆ లేఖలో ఆరోపించారు. దీని గురించి పన్నూన్ మాట్లాడిన వీడియో క్లిప్‌ను ఆ లేఖకు జత చేశారు. ఈ ఆరోపణలు, ఫిర్యాదులపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్ఐఏతో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మరోవైపు ఇప్పటికే మద్యం పాలసీ కేసులో అరెస్టైన కేజ్రీవాల్, తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

## లోక్‌సభ పోరులో కాంగ్రెస్‌కు 50 స్థానాలు కూడా దక్కవు : యడియూరప్ప




**కర్నాటక :** నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో మరోసారి అధికారం చేపడితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని కర్నాటక మాజీ సీఎం, బీజేపీ నేత బీఎస్ యడియూరప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, దాన్ని ముట్టుకోబోమని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారని చెప్పారు.

కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కనీసం 50 స్థానాలు కూడా గెలుచుకోలేదని, అందుకే రాహుల్ గాంధీ ప్రకటనలపై తాము చర్చించాల్సిన అవసరం లేదని యడియూరప్ప పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందున కర్నాటకలో వొక్కళిగలు, లింగాయత్‌లు, ఎస్సీ, ఎస్టీలు బీజేపీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. కర్నాటకలో బీజేపీ 25 స్థానాల్లో విజయం సాధిస్తుందని యడియూరప్ప ధీమా వ్యక్తం చేశారు.